సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 12 మే 2024 పేజీలు 11

ఆడపడుచుగా అడుగుతున్నా..

# ఒక్క అవకాశం ఇవ్వండి

- మల్కాజిగిరి ఎంపీగా గెలిపించండి
- అభివృద్ధే ఎజెండాగా పనిచేస్తా
- ఆరు గ్యారెంటీలు, పాంచ్ న్యాయ్‌తో పేదరిక నిర్మూలన
- ఆరు ప్రధాన అంశాలతో సొంత మేనిఫెస్టోను అమలు చేస్తా : కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి
- చివరి రోజు జోరుగా ప్రచారం




కొంపల్లి మేజర్ న్యూస్ : మీ ఇంటి అడపడుచుగా అడుగుతున్నా.. ఒక్క అవకాశం ఇచ్చి తనను ఎంపీగా గెలిపియ్యాలని మల్కాజిగిరి కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారం చివరిరోజు శనివారం నియోజకవర్గ పరిధిలోని కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ రోడ్డుషోలు నిర్వహించి మాట్లాడారు. మల్కాజిగిరి అభివృాఎద్దే ప్రధాన ఎజెండాగా తాను ఐదేళ్లు పనిచేస్తానని అన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సహకారం, కేంద్రంలో ఏర్పడే ఇండియా కూటమి

మిగతా 2లో

బిఆర్‌ఎస్‌తోనే

# అభివృద్ధి సాధ్యం

- మైనార్టీలు బిఆర్‌ఎస్‌తోనే ఉన్నారు
- మైనారిటీ సమావేశంలో బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; బిఆర్ఎస్ చేసిన అభివృాఎద్ధి బిఆర్ఎస్ ని గెలిపిస్తుందని, మైనార్టీలు బిఆర్ఎస్ ఎప్పుడు తోనే ఉంటారని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ అద్వర్యం లో సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి టి. పద్మ రావు గౌడ్ కి మద్దతుగా యూసఫ్ గూడ మహమూద్ ఫంక్షన్ హాలో మైనారిటీ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమనికి ముఖ్య అథితిగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, జూబ్లీహిల్స్ ఇంచార్జి సోహైల్, ఖైరతాబాద్ ఎం.ఎన్ శ్రీనివాస్, కార్పొరేటర్లు రాజ్ కుమార్ పటేల్, దేదీప్య రావు, మన్నే కవిత, వెంకటేష్ మరి పార్టీ కార్యకర్తలు నాయకులూ పాల్గొన్న కార్యక్రమం లో కేటీఆర్ మాట్లాడారు. మైనార్టీలను మభ్యపెట్టడానికి కాంగ్రెస్ కుయుక్తులకు చేస్తున్నప్పటికీ ముస్లిం లు తమకే మద్దతు ఇస్తున్నారన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి టి. పద్మ రావు గౌడ్ కి జుబ్లీహిల్స్ లో అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కోరారు.

# ఓటర్లకు వసతులు కల్పించాలి




**ఆర్.ఓ. అనుదీప్ దురిశెట్టి**

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకుసిబ్బంది ఏలాంటి ఇబ్బందులు కల్గుకుండా కనీస వసతులు కల్పించాలని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని కార్వాన్, బహదూర్‌పురా అసెంబ్లీ సెగ్మెంట్లలో పోలింగ్ కేంద్రాలను, నాంపల్లిలోని ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఉన్న చార్మినార్ డి.ఆర్.సి. సెంటర్లలలో ఏర్పాట్నలు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ముందు రోజున సిబ్బంది అంతయు ఉండడానికి .గదులను ,పరిసరాలను

మిగతా 2లో

# రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**




కాప్రా, మేజర్ న్యూస్ .. మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలువు ఖాయం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం చివరి రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా కాప్రా సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 4 నెలలు గడుస్తున్నా రాష్ట్రానికి చేసింది ఏమి లేదు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

## టిపిసిసి మాజీ జాయింట్ సెక్రటరీ డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి







తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి అభ్యర్థులందరిని గెలిపించాలని పిసిసి మాజీ జాయింట్ సెక్రటరీ డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ జహీరాబాద్ పార్లమెంటు స్థానాలను గెలిపించుకునేందుకు కార్యకర్తలు సుశక్తులై పోరాటం చేస్తున్నారని సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారెంటీ ల అమల్లో భాగంగా మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం, ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ధర గా ఇవ్వడం, రాజు ఆరోగ్య శ్రీ 5 లక్షల నుండి 10 లక్షల పెంచడం, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మహిళల పేరు మీద ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయడం లాంటి పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని తెలంగాణ ప్రజలకు మోసం చేసిన కెసిఆర్ కు బుద్ధి చెప్పాలని సూచించారు. మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న భారతీయ జనతా పార్టీనీ తరిమికొట్టాలని ఈ సందర్భంగా డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థుల గెలువు కోసం మెదక్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, జహీరాబాద్ అభ్యర్థి సురేష్ శెట్కార్, మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ డ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి మల్లు రవి నన్ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లో పర్యటించి అభ్యర్థుల గెలువు కోసం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మెదక్, మల్కాజ్గిరి నాగర్ కర్నూల్ జహీరాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ నుండి కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి సానుకూల వాతావరణము ఉందన్నారు.

## మళ్ళీ బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ, ఎస్సి, ఎస్టీల రిజర్వేషన్ల రద్దు చేస్తారు : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : బీజేపీ అధికారంలోకి మళ్ళీ వస్తే బీసీ, ఎస్సి, ఎస్టీ ల రిజర్వేషన్లు రద్దు అవుతాయని, రాహుల్ గాంధీ ప్రధాని అవుతేనే పేద బడుగు బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి శనివారం చివరి రోజు కావడంతో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు రినేష్ రెడ్డిలతో కలిసి ప్రచారాన్ని ముమ్మరం చేసారు. శనివారం తెల్లవారుజాము నుండే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు కాలనీలు, బస్తీలను చుట్టుముట్టి మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి తరవున ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. జగద్గిరిగుట్ట డివిజన్ లోని పలు బస్తీలతో పాటు, గాజుల రామారం పిపి నగర్, సుభాష్ నగర్, కుత్బుల్లాపూర్ డివిజన్ లోని పలు కాలనీల్లో, రంగారెడ్డి నగర్ డివిజన్ లోని పలు కాలనీల్లో, షాపూర్ నగర్ మార్కెట్ లో ఎన్నికల ప్రచారంతో పాటు బైక్ ర్యాలీలలో శ్రీశైలం గౌడ్ పాల్గొని, హస్తం గుర్తుకు ఓటేసి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో 14 కు ఎంపీ సీట్లు గెలుస్తుందని, ప్రజల్లో బీఆర్ఎస్, బీజేపీల పట్ల తీవ్ర వ్యతిరేకత ఉందని అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృఎద్ధి పట్ల కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ కనుమరుగవుతుందని, చివరకి మిగిలేది కేసీఆర్ కుటుంబ సభ్యులేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు బొడ్డు వెంకటేశ్వర్ రావ్, బొబ్బా రంగారావు, ఓరుగంటి కృఎష్ణ గౌడ్, గడ్డం రాజేందర్ రెడ్డి, మోతె శ్రీనివాస్ యాదవ్, ఏర్వ వెంకట్, రమేష్ మంజుల్కర్, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కేంద్ర పాలిత ప్రాంతం కాకుండా

# ఆపగలిగే శక్తి కేవలం బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉంది

### ఎమ్మెల్యే కేపీ. వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : హైదరాబాద్ కేంద్ర పాలిత ప్రాంతం కాకుండా ఆపగలిగే శక్తి కేవలం బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందని, ప్రజా సంక్షేమం, అభివృఎద్ధే ధ్యేయంగా రాజనీతిజ్ఞతతో పనిచేస్తే ఎలాంటి ఫలితాలు సాధించవచ్చునో తెలిపేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రగతి ఒక కొలమానంగా నిలిచిందని, ఇది కేవలం గత ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లే సాధ్యమైందని, హైదరాబాద్ కేంద్ర పాలిత ప్రాంతం చేయాలని బిజెపి కుట్రను అడ్డుకోవాలంటే బిఆర్ఎస్ ను గెలిపించుకోవాలని ఎమ్మెల్యే కేపీ. వివేకానంద పేర్కొన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం 132-జీడిమెట్ల డివిజన్ అయోధ్య నగర్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన పదేళ్ల కాలంలో దేశ తలసరి ఆదాయాన్ని మించిన వృఎద్ధిరేటుతో ఎంతో అభివృఎద్ధి చెందిందని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గదర్శకత్వంలో కేటీఆర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ మహానగరాన్ని పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చారన్నారు. కానీ నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హైదరాబాద్ ను యూటీ (కేంద్రపాలిత ప్రాంతం) పేరుతో లూటీ చేయాలని చూస్తుందన్నారు. ఈ కుట్రను అడ్డుకోవాలంటే మల్కాజ్గిరి ఎంపీగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లకు వసతులు కల్పించాలి

**మొదటి పేజీ తరువాయి :** పరిశుభ్రంగా ఉంచాలని ఆయన ఆదేశించారు. ఓటర్లకు ఏలాంటి అసౌకరయ కలగకుండా పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు ,చల్లని త్రాగునీరు,కరెంటు, టాయిలెట్స్,షెడ్స్, షామియానా,ఫర్నిచర్, కూలర్స్లను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసిన పాఠశాలల్లో ఆయా, అటెండర్లు,సిబ్బంది ఏవరుకూడా ఉండకుండా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో నో ఐ.డి. నో ఏంట్రి (గుర్తింపు కార్డులేని వారిని అనుమతించవద్దని ఆయన ఆదేశించారు. అంతకుముందు నాంపల్లి ఏగ్జిబిషన్ గ్రౌండ్లోని డి.ఆర్.సి. కేంద్రంలో ఉన్న పోస్టల్ బ్యాలెట్,హోమ్ ఓటింగ్ స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. శనివారం సాయంత్రం 5.00 గంటల తర్వాత పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తి అయిన వెంటనే అట్టి పోలింగ్కు బ్యాలెట్ బాక్స్లను,హోమ్ ఓటింగ్లకు సంబంధించిన బ్యాలెట్ బాక్స్లను స్ట్రాంగ్ రూమ్లో భద్రపరిచి పటిష్ట నిఘా,భద్రత మధ్య ఉంచాలన్నారు. మెటల్ డిటెక్టర్లు,సి.సి. కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. వెంకటాచారి,ఏ.ఆర్.ఓ.లు,సెక్టారుల అధికారులు, ఏన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచుగా అడుగుతున్నా.. ఒక్క అవకాశం ఇవ్వండి

**మొదటి పేజీ తరువాయి :**ప్రభుత్వ సహకారంతో మల్కాజిగిరిని ఉత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని మాట ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆరు గ్యారెంటీలు, కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో ఏర్పడే ప్రభుత్వంలో అమలు చేసే పాంచ్ న్యాయ్ సంక్షేమ పథకాలతో పేదరికాన్ని నిర్మూలిస్తామని అన్నారు. సంక్షేమంతో పాటు అభివృఎద్ధికి భారీ ఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృఎద్ధిలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిత్తుతానని హామీ ఇచ్చారు. అలాగే పార్లమెంట్ నియోజకవర్గ సమస్యలపై ఆరు ప్రధాన అంశాలతో సొంతగా మ్యానిఫెస్టో రూపొందించానని అన్నారు. తనను గెలిపిస్తే సంక్షేమం, అభివృఎద్ధి రెండు కళ్ళలాగా పనిచేస్తానని అన్నారు. తమ కుటుంబం 35 ఏళ్ల నుంచి ప్రజాసేవలో ఉన్నామని, తాను 18 ఏళ్లుగా జడ్పి చైర్ పర్సన్ గా ప్రజల మధ్య ఉండి పనిచేస్తున్నానని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ ను దెబ్బతీయడానికి కుట్రలుపన్ని తెరవెనుక అనైతిక బంధాన్ని ఏర్పర్చుకున్నాయని అన్నారు. బీజేపీ అభ్యర్థి అభివృఎద్ధి మాట మరిచి దేవుడి పేరుతో ఓట్లు అడుకుంటున్నారని విమర్శించారు. తనను గెలిపిస్తే సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండి వారి జీవన ప్రమాణాలు పెరిగేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతానని చెప్పారు. అలాగే నియోజకవర్గ పరిధిలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి, టూరిజం స్పాట్ లను అభివృఎద్ధి చేయడానికి కృఎషిచేస్తానని చెప్పారు. గేటెడ్ కమ్యూనిటీలలో తాగునీటి, మౌలిక వసతులు కల్పిస్తానని అన్నారు. ఎల్బీ నగర్ నియోజవర్గంలో వరదముప్పు రూపుమాపడనికి ప్రత్యేక చర్యలు తీసుకుంటానన్నారు. ప్రజలు, మహిళలు, రైతులు, యువకులు, నిరుద్యోగులు, కర్షకులు, న్యాయవాదులు, డాక్టర్లు, కులసంఘాల సంపూర్ణ మద్దతు తనకు ఉందని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు ఉప్పల్ నియోజకవర్గంలోని ఏఎస్ఆర్ రావు నగర్ లో సీనియర్ విటిజన్స్ తో సమావేశమయ్యారు. వారి సమ్యల పరిష్కారానికి నిబద్ధతతో కృఎషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఇంచార్జీ బండి రమేష్, శ్రీరంగం సత్యం, శేరి సతీష్ రెడ్డి, కుత్బుల్లాపూర్ సుబ్బారెడ్డి, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, ప్రజల సంక్షేమమే మా పార్టీ ఎజెండ

### బీఎస్పి సికింద్రాబాద్ ఎంపి అభ్యర్థి దండెపు బస్వానందం



రహ్మత్నగర్, మేజర్ న్యూస్. బీజేపి , కాంగ్రెస్ అనుసరిస్తున్న రహస్య ఎజెండా ప్రాలదోలి అన్నికులాల్లో వెనుకబడిన ప్రజల సంక్షేమానకి కావాల్సిన రాజ్యాధికారం సాధించడమే బహుజన్ సమాజ్ పార్టీ సంకల్పం అని ఆ పార్టీ సికింద్రాబాద్ ఎంపి అభ్యర్థి డా.దండెపు బస్వానందం తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని రహ్మత్నగర్ డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో దండెపు బస్వానందం శనివారం ప్రచారం నిర్వహించారు. ప్రజలతో ఆయన మాట్లాడుతూ ప్రతీ వక్క విద్యావంతుడు ముందుకు వచ్చి తమకు లభించిన ఓటు హక్కును వినియోగించుకోవడంతో పాటు నీతినిజాయితి అలాగే విద్యావంతుడికి తోడుగా ఉంటే యువత భవిష్యత్తును మార్చవచ్చని పేర్కొన్నారు. బ్రహ్మణ, క్షత్రియ, వైశ్య కులాలతో పాటు సమాజంలో వెనుకబడిన ఇతర అన్ని కులాలకు చెందిన ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే మా నాయకురాలు మాయావతి సంకల్పం అని తెలిపారు. ఏనుగు గుర్తుపై ఓటు వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని బస్వానందం ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్ష్యులు దయానందరావు దాగిళ్ళ, మహిళా కన్వీనర్ చైతన్య సింగ్, నేతలు పి.బాలరాజు, కేఎల్. శ్రీనివాస్, సుమలత, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నేడే అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ప్రతి సంవత్సరం మే నెల 12వ తేదీ మనం అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరువు కుంటున్నాం అని సీనియర్ కేర్ సహ వ్యవస్థాపకులు మరియు గ్రూప్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రీమా నాడిగ్, కైట్స్ అన్నారు ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ రంగానికి, ముఖ్యంగా వృాఎద్ధుల సంరక్షణలో వెన్నె ముకగా ఉండే నర్సులు మరియు సంరక్షకుల అమూల్యమైన సహకారాన్ని గుర్తించడం మరియు ఈ దినోత్సవం జరువుకోవడం చాలా అవసరం. ఈ అంకితభావం కలిగిన నివుణులు, మన వృాఎద్ధుల శ్రేయస్సు మరియు సౌకర్యాన్ని నిర్ధారించడానికి ముందు వరుసలో అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు. వారు ఆరోగ్య సంరక్షణ వర్క్ఫోర్స్లో మెజారిటీని కలిగి ఉన్నారు, వీరు రోగులకు క్లిష్టమైన సంరక్షణను అందిస్తారు మరియు ఆసుపత్రులు, ఆరోగ్య వ్యవస్థలు మరియు ఇతర సంస్థలలో నాయకత్వ పాత్రలను నిర్వహిస్తారు. అయినప్పటికీ, వారి నిస్వార్థ సేవ వెనుక పరిశ్రమ మరియు ప్రభుత్వం రెండింటి నుండి శ్రద్ధ మరియు చర్య కోరే అనేక సవాళ్లు ఉన్నాయి. వృాఎద్ధుల సంరక్షణలో నర్సులు మరియు సంరక్షకుల కీలక పాత్ర పోషిస్తున్నారు. నిజానికి నర్సులు మరియు సంరక్షకులు, వృాఎద్ధుల సంరక్షణ సౌకర్యాల యొక్క హృాఎదయం మరియు ఆత్మ, వీరు అవసరమైన వృాఎద్ధులకు రౌండ్-ది-క్లాక్ సహాయం, వైద్య సహాయం మరియు భావోద్వేగ సౌకర్యాన్ని అందిస్తారు. వారి పాత్ర ఔషధాలను నిర్వహించడం మరియు వైద్య విధానాలను నిర్వహించడం కంటే విస్తరించింది; వారు వృాఎద్ధులకు మరియు వారి కుటుంబాలకు సహచరులుగా, న్యాయవాదులుగా మరియు మద్దతు స్తంభాలుగా పనిచేస్తారు. దీర్ఘకాలిక పరిస్థితులను నిర్వహించడం నుండి వయస్సు-సంబంధిత వ్యాధులను పరిష్కరించడం వరకు, మన సీనియర్ల జీవన నాణ్యతను మెరుగుపరచడంలో నర్సులు కీలక పాత్ర పోషిస్తారు. భారతదేశంలో, వృాఎద్ధుల జనాభా వేగంగా పెరుగుతోంది, వృాఎద్ధుల సంరక్షణలో నైవుణ్యం కలిగిన నర్సుల కోసం డిమాండ్ గతంలో కంటే ఎక్కువగా ఉంది. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం, 2050 నాటికి భారతదేశంలో 319 మిలియన్లకు పైగా వృాఎద్ధులు ఉంటారని అంచనా వేయబడింది, ఈ జనాభా యొక్క విస్తరిస్తున్న అవసరాలను తీర్చడానికి నర్సింగ్ వర్క్ఫోర్స్ను బలోపేతం చేయాల్సిన ఆవశ్యకతను ఇది హైలైట్ చేస్తుంది. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా నర్సింగ్ రంగం ఎదుర్కొంటున్న సవాళ్ళు - పరిష్కారాలు: భారతదేశంలో, హెల్త్కేర్ వర్క్ఫోర్స్లో సుమారు 5.76 మిలియన్ల మంది ఆరోగ్య కార్యకర్తలు ఉన్నారు, వీరిలో నర్సులు మరియు మంత్రసానులు గణనీయమైన 2.34 మిలియన్లు ఉన్నారు. గణనీయమైన సంఖ్యలో ఉన్నప్పటికీ, చురుకైన నర్సులు/మిడ్వైవ్ల లభ్యత చాలా తక్కువగా 1.40 మిలియన్లుగా ఉందని అంచనా వేయబడింది, ఇది ఆరోగ్య సంరక్షణ రంగంలో భారీ సంక్షోభానికి దారితీస్తుంది. వారి కీలక పాత్ర ఉన్నప్పటికీ, భారతదేశంలో నర్సింగ్ రంగం గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటుంది, ముఖ్యంగా నర్సుల కొరత, ముఖ్యంగా వృాఎద్ధుల సంరక్షణ సౌకర్యాలలో. కేపియంజి నివేదిక అనుబంధ ఆరోగ్య సంరక్షణ నివుణుల ప్రస్తుత లభ్యత కంటే కనీసం 8 రెట్లు కొరతను సూచిస్తుంది. ఈ డిమాండ్-సరఫరా అంతరం అధిక రద్దీతో కూడిన సౌకర్యాలు మరియు అధిక భారం ఉన్న సిబ్బందికి దారి తీస్తుంది. అంతేకాకుండా, నర్స్ ల వలసల ధోరణి ఎక్కువగా ఉంది, ముఖ్యంగా భారతదేశంలోని కేరళలో, నర్సింగ్ కళాశాలల నుండి సంవత్సరానికి సుమారు 8500 మంది నర్సులు గ్రాడ్యుయేట్ చేయబడుతున్నారు, వీరిలో 75 శాతం మంది విదేశాలలో అవకాశాలను కోరుతున్నారు. ఈ బ్రెయిన్ డ్రెయిన్ స్థానిక టాలెంట్ పూల్ను తగ్గించడమే కాకుండా వృాఎద్ధ రోగుల సంరక్షణ కొనసాగింపుకు అంతరాయం కలిగిస్తుంది. తక్కువ వేతనం, సరిపోని ప్రయోజనాలు మరియు పరిమిత కెరీర్ వురోగతి ఈ విదేశీ వలసలకు దోహదం చేస్తాయి, నైవుణ్యం కలిగిన నర్సులను విదేశాలలో అవకాశాలను కొనసాగించేలా ప్రోత్సహిస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన నిబంధనల ప్రకారం, భారతదేశం 2024 నాటికి సుమారు 4.3 మిలియన్ల నర్సుల కొరతను ఎదుర్కొంటుంది, గ్రామీణ ప్రాంతాలు ఈ కొరత యొక్క భారాన్ని కలిగి ఉన్నాయి. దేశంలోని 640 జిల్లాల్లో 70 జిల్లాల్లో నమోదిత నర్సులు లేరు. పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల మధ్య ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలు మరియు వనరులలో అసమానత మారుమూల లేదా తక్కువ సేవలందించే కమ్యూనిటీలలో పనిచేసే నర్సులు ఎదుర్కొంటున్న సవాళ్లను మరింత దిగజార్చింది. నర్సింగ్ రంగం ఎదుర్కొంటున్న బహుముఖ సవాళ్లను పరిష్కరించడానికి, పరిశ్రమ మరియు ప్రభుత్వం రెండింటి నుండి సహకార ప్రయత్నాలు అవసరం. ముందుగా, ప్రతిభావంతులైన నర్సులను ఆకర్షించే మరియు నిలువుకునే రిక్రూట్మెంట్ మరియు నిలువుదల కార్యక్రమాలలో పెట్టుబడి పెట్టవలసిన అవసరం ఉంది. ఇందులో పోటీ వేతనాలు, సమగ్ర ప్రయోజనాల ప్యాకేజీలు మరియు వృాఎత్తిపరమైన అభివృాఎద్ధి వృాఎత్తిపరమైన అభివృాఎద్ధి మరియు వురోగమనం కోసం అవకాశాలు ఉండాలి ఇంకా, వృాఎద్ధుల సంరక్షణ యొక్క అభివృాఎద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి సన్నద్ధమైన నైవుణ్యం కలిగిన శ్రామిక శక్తిని పెంపొందించడానికి విద్య మరియు శిక్షణ కార్యక్రమాలలో పెట్టుబడి పెట్టడం చాలా అవసరం. అదనంగా, సాంకేతికత మరియు ఆవిష్కరణలను పెంచడం నర్సింగ్ కేర్ డెలివరీ యొక్క సామర్థ్యాన్ని మరియు ప్రభావాన్ని పెంచుతుంది. నర్సులు ఆరోగ్య సంరక్షణ రంగానికి వెన్నెముక, రోగుల సంరక్షణ మరియు కోలుకోవడంలో సమగ్ర పాత్ర పోషిస్తున్నారు. అయినప్పటికీ, వారు అధిక-నాణ్యత ఆరోగ్య సంరక్షణ యొక్క నిరంతర సదుపాయాన్ని నిర్ధారించడానికి పరిష్కరించాల్సిన ముఖ్యమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఎన్ఎన్ఎంసి చట్టాన్ని ఆమోదించడం వంటి భారత ప్రభుత్వం తీసుకున్న చర్యలు ప్రశంసనీయమైనవి మరియు నర్సింగ్ రంగాన్ని మెరుగుపరచడంలో చాలా దోహదపడతాయి. అయితే, మరిన్ని చేయాల్సి ఉంది మరియు నర్సులకు వారికి తగిన గుర్తింపు, గౌరవం మరియు వనరులు అందేలా చూడటం పరిశ్రమ, ప్రభుత్వం మరియు సమాజం యొక్క సమిష్టి బాధ్యత అని అన్నారు.

## మహారాణాప్రతాప్ విగ్రహానికి నివాళులు అర్పించిన బజరంగ్‌సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మణ్‌రావు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మహారాణాప్రతాప్‌సింగ్ జయంతిని పురస్కరించుకుని ఆగాపురాలో ఠాకూర్ రాజేందర్ సింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు పాల్గొని,ప్రత్యేకంగా మహారాణా ప్రతాప్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు ప్రత్యేకంగా ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావుకు శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ ధీరేందర సింగ్, ఠాకూర్ గణేష్ సింగ్,ఠాకూర్ రంజీత్ సింగ్, రఘునందన్ సింగ్,రాజేందర్ సింగ్, బజరంగ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ మోటార్స్‌లో న్యూ స్విఫ్ట్ కార్‌ను ప్రారంభించిన సినీనటి సోనియా సింగ్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి లోని పవన్ మోటార్స్ షోరూమ్లో మారుతి యొక్క సరికొత్త స్విఫ్ట్ కారును సినీనటి సోనియా సింగ్ చేతుల మీదుగా మరియు మారుతి సుజుకి రీజినల్ మేనేజర్ బిక్రమ్ సటాపతి, పవన్ మోటార్స్ ఎమ్.డి చంద్ర పవన్ రెడ్డి కలిసి మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా సినీనటి సోనియా సింగ్ మీడియాతో మాట్లాడుతూ మారుతి కార్లు బెస్ట్ మేంటనెన్స్ ఫ్రీ కార్లని,ఎక్కువ మైలేజ్ను కూడా ఇస్తాయని,తనకు మారుతీ కార్లంటె ఇష్టమని తెలిపారు.పవన్ మోటార్స్ మానేజింగ్ డైరెక్టర్ చంద్ర పవన్ మాట్లాడుతూ.. ఇక్కడ శేరిలింగంపల్లి లోని మా పవన్ మోటార్స్ షోరూమ్లో ఈ కొత్త స్విఫ్టని మార్కెట్లోకి విడుదల చేయడం సంతోషంగా ఉందని,కొత్త స్విఫ్ట్ ఇప్పుడు మరింత సేఫ్టీతో వచ్చిందని,ఇందులో 6 ఎయిర్బ్యాగ్స్ స్టాండర్డా అందిస్తున్నారని,మైలేజ్లో కూడా దిబెస్ట్ అని..మానువల్ ట్రాన్స్మిషన్లో 24.8 కిలోమీటర్లు , ఏ ఎం టి లో ఏకంగా 25.75 కిలోమీటర్ల మైలేజ్ దొరుకుతుందని మీడియాకు తెలిపారు.ఇంకా ఇందులో హిల్ హోల్డ్ అసిస్ట్,ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రాం,రివర్స్ కెమెరా పార్కింగ్,ఎ.బి.ఎస్ విత్ ఈ.బీ.డీ లాంటి ఎడ్వాన్స్ ఫీచర్స్నిచ్చారు.6 సింగిల్ టోన్ మరియు 3 డ్యుయల్టోన్ కలర్స్‌తో..మొత్తం 9 వారియంట్స్లో ఇది అందుబాటులో ఉంది.పెట్రోల్లో మాత్రమే అందుబాటులో ఉండే కొత్త స్విఫ్ట్లో 1197సీసీ నిచ్చారు.దీని ప్రారంభ ఎక్స్షోరూమ్ ధర 6,49,000. ఇంకా ఈ కార్యక్రమంలో పవన్ మోటార్స్ బిసినెస్ హెడ్ రవి రెడ్డి,షోరూమ్ సిబ్బంది మరియు కస్టమర్లు పాల్గొన్నారు.

# ఈ మదర్స్ డే సందర్భంగా కొత్తగా తల్లులైన వారికి అవసరమైన 5 బేబీ బహుమతులు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తల్లులు తమ బిడ్డల సంపూర్ణ పెరుగుదల, అభివృద్ధి గురించి తరచుగా ఆందోళన చెందుతారు. ముఖ్యంగా కాబోయే తల్లులు లేదా కొత్త తల్లులకు, వారి శిశువు ఆరోగ్యకరమైన పెరుగుదలను నిర్ధారించడం, అవసరమైన అన్ని మైలురాళ్లను చేరుకోవడం చాలా కష్టం. ఈ మాతృదినోత్సవం సందర్భంగా, కొత్త తల్లికి తన బిడ్డ అవసరాలన్నింటినీ తీర్చగలిగేలా వారు విశ్వసించగలిగే బహుమతిని అందించండి. ఈ అందమైన ప్రయాణాన్ని చేయడంలో ఆమెకు సహాయపడండి. కొత్త తల్లి లేదా కాబోయే తల్లికి సంబంధించిబేబీ ఎసెన్షియల్ బహుమతుల కోసం ఇక్కడ ఒక పరిపూర్ణ మార్గదర్శి ఉంది:

పారాచూట్ అడ్వాన్స్డ్ బేబీ మసాజ్ ఆయిల్: పారాచూట్ అడ్వాన్స్డ బేబీ మసాజ్ ఆయిల్ అనేది 100% సహజమైన వర్జిన్ కోకోనట్ ఆయిల్, ఇందులో విటమిన్లు ఉంటాయి. తల్లి పాలలో కూడా ఉండే కొన్ని వృద్ధి పోషకాలు ఈ విటమిన్లలో ఉంటాయి. ఇది నవజాత శిశువులకు సురక్షితమని డాక్టర్ సర్టిఫికె ట్పొందడమే కాకుండా, 3 విధాలుగా శిశువుల మెరుగైన ఎదుగుదలకు సహాయపడుతుందని సాంకేతికంగా నిరూపించబడింది. బరువు పెరగడం, ఎత్తు పెరగడం, బలమైన ఎముకలను ప్రోత్సహించడం ద్వారా మీ శిశువు చర్మాన్ని లోపలి నుండి లోతుగా పోషణనిస్తుంది.

పారాబెన్లు, సల్ఫేట్లు, సిలికాన్లు, రంగులు, మినరల్ ఆయిల్ మరియు థాలేట్స్ వంటి రసాయనాలు లేకుండా ఈ నూనె మీ నవజాత శిశువు చర్మాన్ని మృదువుగా చేస్తుంది, హాయిని అందిస్తుంది. ఈ ఉత్పాదన వెల రూ. 62/50 మి.లీ., రూ. 130/100 మి.లీ., రూ. 230/200 మి.లీ.

పారాచూట్ అడ్వాన్స్డ్ బేబీ నరిషింగ్ సోప్ : పారాచూట్ అడ్వాన్స్డ్ బేబీ నరిషింగ్ సోప్‌తో మరింత చిరునవ్వులు. చర్మం పొడిబారకుండా ఉండటానికి మీ శిశువు చర్మాన్ని రోజంతా మృదువుగా, బౌన్సీగా, తేమగా ఉంచండి. 100% వర్జిన్ కోకోనట్ ఆయిల్, కోకోనట్ మిల్క్ యొక్క మంచితనంతో మెరుగుపర్చబడింది. ఇది మీ శిశువు చర్మానికి లోపల నుండి పోషణను అందిస్తుంది.

ఇది హైపో అలెర్జెనిక్. నవజాత శిశువులకు సురక్షితమైనది. మీ శిశువు సున్నితమైన చర్మానికి ఎటువంటి చికాకు కలిగించదు. ఇది మీ శిశువుకు స్నానం చేయించే సమయంలో మీకు ఇష్టమైన నేస్తంగా ఉంటుంది. ఈ సబ్బు రూ. రూ. 62/75 గ్రాములు మరియు రూ. 185/225గ్రా. లకు లభ్యమవుతుంది.

పారాచూట్ అడ్వాన్స్డ్ బేబీ నరిషింగ్ షాంపూ: వర్జిన్ కోకోనట్ ఆయిల్, లేత కొబ్బరి నీళ్ల మంచితనంతో సుసంపన్నమైన పారాచూట్ అడ్వాన్స్డ్ బేబీ నరిషింగ్ షాంపూ మీ చిన్నపిల్లల అమూల్య శిరోజాలకు మంచితనం యొక్క రిఫష్ స్ప్లాష్! తల జుట్టును సున్నితంగా కడిగేస్తుంది, కండిషనింగ్ చేస్తుంది. పిల్లలు మృాఎదువైన, మెరిసే జుట్టును పొందేలా చేస్తుంది. అది మీ బేబీ స్టార్‌ను మరింత ప్రకాశవంతంగా ప్రకాశింపజేస్తుంది. నవజాత శిశువులకు సురక్షితమని డాక్టర్ సర్టిఫికేట్ పొందింది. ఇది మీ శిశువు కళ్లపై తేలికగా ఉంటుంది - కన్నీళ్లు లేని స్ప్లాష్ సమయం కోసం, ముసిముసి నవ్వులతో నిండి ఉంటుంది. మీరు ఈ షాంపూని రూ. 100/100 మి.లీ., రూ. 185/200 మి.లీ. కొనుక్కోవచ్చు.

పారాచూట్ అడ్వాన్స్డ్ బేబీ నోరిషింగ్ లోషన్: పారాచూట్డ బేబీ నరిషింగ్ లోషన్ అనేది మీ చిన్న ప్రపంచం కోసం మేజిక్ బాటిల్! వర్జిన్ కోకోనట్ ఆయిల్ మంచితనం, కొబ్బరి పాల మాయిశ్చరైజింగ్ టచ్‌తో సుసంపన్నమైన ఈ ఔషదం మీ చిన్నపిల్లల సున్నితమైన చర్మానికి పోషణ వంటిది.

ఇది నవజాత శిశువులకు సురక్షితమని డాక్టర్ సర్టిఫికేట్ పొందింది. మీ శిశువు చర్మాన్ని 24 గంటల పాటు మాయిశ్చరైజ్డ్‌గా ఉంచుతుందని వైద్యపరంగా నిరూపించబడింది. రోజంతా మృదువుగా, రక్షణతో ఉంచుతుంది. పొడి చర్మం నుండి అత్యంత సౌకర్యాన్ని, రక్షణను అందిస్తుంది. లోషన్ ధర రూ. 100/100 మి.లీ., రూ. 175/200 మి.లీ.

పారాచూట్ అడ్వాన్స్డ్ బేబీ నోరిషింగ్ క్రీమ్: పారాచూట్ అడ్వాన్స్డ్ బేబీ నోరిషింగ్ క్రీమ్‌తో మార్ష్‌మౌలలా మృదువుగా ఉండే బేబీ స్కిన్ రహస్యాన్ని అన్లాక్ చేయడానికి సిద్ధంగా ఉండండి ఇది నవజాత శిశువులకు సురక్షితమని వైద్యులచే ధ్రువీకరించబడింది. 100% వర్జిన్ కోకోనట్ ఆయిల్, తల్లిపాలలో ఉండే కొన్ని పోషకాలు దీనిలో కూడా ఉంటాయి. అలాగే కొబ్బరి పాలు మాయిశ్చరైజింగ్ టచ్తో ఉంటాయి, ఈ మ్యాజికల్ క్రీమ్ మీ బిడ్డ చర్మం 24 గంటల పాటు వెల్వెట్ స్మూత్‌గా మరియు తేమగా ఉండేలా చేస్తుంది. దీని వెల రూ. 150.

పారాచూట్ అడ్వాన్స్డ్ బేబీ రిఫషింగ్ పౌడర్: వర్జిన్ కోకోనట్ ఆయిల్ విటమిన్ ఇ సమృద్ధిగా ఉండే పారాచూట్ అడ్వాన్స్డ్ బేబీ రిఫషింగ్ పౌడర్, మీ శిశువు చర్మంపై ఈక లాగా గ్లైడ్ చేస్తుంది. వారి చబ్బీ ఫోల్డ్‌ల నుండి అదనపు తేమను గ్రహించి, వారి చర్మం మృదువుగా, హాయిగా పొడిగా ఉండేలా చేస్తుంది. ప్రతి చిలకరింపుతో, ఇది సౌకర్యం, తాజాదనం ప్రపంచాన్ని సృష్టిస్తుంది. మీ విలువైన చిన్నారులకు వారు నిజంగా అర్హులైన ఆనందకరమైన చురుకైన ఆట సమయాన్ని అందజేస్తుంది.

పారాచూట్ అడ్వాన్స్డ్ బేబీ రిఫషింగ్ పౌడర్ను మీ చేతులపై కొద్దిగా చల్లుకోండి. తేమకు గురయ్యే ప్రాంతాలపై దృష్టి సారించి, శిశువు శరీరంపై సున్నితంగా చిలకరించండి. స్నానం చేయించిన తర్వాత లేదా మీ బిడ్డకు రిఫష్ అవసరమైనప్పుడు దీన్ని ఉపయోగించండి. దీని వెల రూ. 50/50మి.లీ., రూ. 95/100 మి.లీ., రూ. 150/200 మి.లీ.

**IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE CUM VII ADDL. METROPOLITAN MAGISTRATE: RANGA REDDY DISTRICT: AT: HAYATNAGAR**

O.S.No.271 of 2024

Between:
Dhavala Satya Janaki W/o Dhavala Surya Prakash Rao & 3 others ..Plaintiffs
And
1. The Tahsildar, Hayatnagar, Mandal, R.R.District
2. All Concerned ..Defendants

To,
All concerned

Take notice that the plaintiffs herein have filed the above suit for declaration to declare the Plaintiffs as the legal heirs of the deceased Tadi Ratna Manikyam W/o Late Tadi Krishna Murthy who died on 28-11-2022 and further declare that the plaintiffs are absolute owners and possessors of the Suit Schedule Property. The above suit is posted on 05-06-2024. If any person or persons having any objection/interest in respect of the claims made by the plaintiffs may appear before the said Hon'ble Court at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be decided on merits.

SCHEDULE OF PROPERTY

All that the piece and parcel House bearing Door No.6-2-586, on Plot No. B-538, land admeasuring 125 sq.mtrs equivalent to 150 sq.yds in category LIG in Phase II of Vanasthalipuram Residential complex in Sy No.201 of Sahebnagar village , Hayatnagar mandal Ranga Reddy District and bounded by:-North: Road, South: House No.519 ,LIG, East: House No.537, LIG, West: Road

// By order of the Hon'ble Court//
M/s. **V.SHESHAGIRI RAO,** Advocate,
Plot No.98/a ,House No.2-4-846/1,
Road No.8, Samathapuri Colony,
OppNagole, Hyderabad.
Cell No. 9440742794
Counsel for Plaintiffs

# లోక్‌సభ ప్రచార పర్వం.. నేటితో పరిసమాప్తం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : లోక్సభ ఎన్నికల ప్రచారం నేటితో ముగియనున్నది. శనివారం సాయంత్రం 5 గంటల నుంచి సమావేశాలు, ర్యాలీలు, మైకులు మూగబోనున్నాయి. దాదావు రెండు నెలలపాటు ఆయా పార్టీలు ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించాయి. కాగా పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమం చివరి రోజు కావడంతో మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ వారికి మద్దతుగా శనివారం మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇన్చార్జి మైనంపల్లి హన్మంతరావు, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో మధ్యహ్నం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎంట్రన్స్ కమాన్ నుండి భారీ బైక్ ర్యాలీగా బయలుదేరి వయా బాచుపల్లి సిగ్నల్, ప్రగతి నగర్ గ్రీన్ బావర్చి, ప్రగతి నగర్ కమాన్, ప్రగతి నగర్ అంబీర్ చెరువు పక్కన నుండి 191 కాలనీ, రెడ్డి అవెన్యూ, బండారి లేఅవుట్, నిజాంపేట్ బస్టాప్ హనుమాన్ గుడి నుండి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎంట్రన్స్ కమాన్ నర్సరీ వరకు జై కాంగ్రెస్ నినాదాలతో భారీ బైక్ ర్యాలి నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్లు చిట్ల దివాకర్, ఇంద్రజిత్ రెడ్డి, సురేష్ రెడ్డి, ఆవుల పావని జగన్ యాదవ్, రాజేశ్వరీ వెంగయ్య చౌదరీ, కోలన్ వీరేందర్ రెడ్డి, గంగేయ్యేల శ్రీనివాస్ యాదవ్, ఆవుల ప్రసన్న జగదీష్ యాదవ్, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్, వాణి స్టీఫెన్ పాల్, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆవుల జగదీష్ యాదవ్, నాగరాజ్ యాదవ్, తలారి సాయి ముదిరాజ్, మహేందర్ రెడ్డి, తులసి అశోక్, సురేంద్ర కుమార్ యాదవ్, శ్రీనివాసరావు, పందిరి మధుసూదన్ రెడ్డి, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, ఎన్ఎంసి మహిళా ప్రెసిడెంట్ కడియాల ఇందిరా, వైస్ ప్రెసిడెంట్ గిరిజకుమారి, జెనరల్ సెక్రెటరీ యశోద, నిజాంపేట్, బాచుపల్లీ, ప్రగతి నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, సంక్షేమ సంఘం సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆటోనగర్ వరుణ్ మోటార్స్‌లో
# దీ ఎపిక్ న్యూ షిఫ్ట్ కారు మార్కెట్‌లోకి విడుదల

**- షిఫ్ట్ కారు అందరి ఆదరణ పొందుతుంది - ఇబ్రాహింపట్నం ఆర్డీవో వి. సుభాష్ చందర్ రెడ్డి**

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం ఆటోనగర్‌లోని వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో మారుతి షిఫ్ట్ సరికొత్త జడ్ సిరీస్ ఇంజన్‌తో ఫోర్త్ జనరేషన్ దీ ఎపిక్ న్యూ షిఫ్ట్ కారును మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇబ్రాహింపట్నం ఆర్డీవో వి. సుభాష్ చందర్‌రెడ్డి హాజరై నూతన షిఫ్ట్ కారును విడుదల చేసి కస్టమర్లకు కీ ని అదజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన వినియోగదారులకు ఎప్పటికపుడు మారుతి సుజుకి నూతన మోడల్స్‌ను అందిస్తుందన్నారు. షిఫ్ట్ కారు దేశంలోని అందరి ఆదరణ పొందుతు రికార్డ్ స్థాయిలో అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. ఫోర్త్ జనరేషన్ షిఫ్ట్ కారు అత్యాధునిక హంగులతో జెడ్ సిరీస్ బద్రతా పరంగా ఫోర్ స్టార్ రేటింగ్ పొందిందన్నారు. బేసిక్ మోడల్ లోనే ఆరు ఎయిర్ బ్యాగులు, సేఫ్టీ పరంగా అన్ని సీట్లకు మూడు పాయింట్ సీట్ బెల్టులు, మైలేజ్ పరంగా 25.90 ఇస్తుందన్నారు. కస్టమర్లను తప్పకుండా ఈ కారు ఆకట్టుకొని అందరి అంచనాలను మించి విక్రయాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరుణ్ మోటార్స్ ఏ.జి.యం శ్రీధర్, ఆటోనగర్ బ్రాంచ్ మేనేజర్ అశోక్, ఎస్.బి.ఐ ఏరియా మేనేజర్ హరిక్రిష్ణ, వరుణ్ మోటార్స్ సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందాం - ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

## టి పిసిసి లీగల్ సెల్ కన్వీనర్ బొడ్డు భిక్షపతి, కో కన్వీనర్ గుండ్లపల్లి సత్యనారాయణ



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃపార్లమెంట్ ఎన్నికల్లో అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేసే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని తద్వారా ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని టి. పిసిసి లీగల్ సెల్ కన్వీనర్ బొడ్డు బిక్షపతి గౌడ్, కో కన్వీనర్ గుండ్ల పల్లి సత్యనారాయణలు పేర్కొన్నారు. శనివారం ఎల్బీనగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మిక, కర్షక, రైతాంగ వ్యతిరేక విధానలు అవలంబిస్తు ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన బిజెపికి ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారని, అందుకోసం మతతత్వ బిజెపిని ఓడించి ప్రజా సంక్షేమాన్ని కోరే కాంగ్రెస్ పార్టీ అభ్యర్దులను గెలిపించుకోవాలన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోని ఇందిరమ్మ పథకం ద్వారా పేదలకు ఇండ్లు కట్టించి ఇచ్చారని, బిజెపి ప్రభుత్వం కాని, బిఆర్ఎస్ ప్రభుత్వం కానీ పేదలకు ఇండ్లు ఇవ్వడంలో పూర్తిగా విఫలం చెందాయన్నారు. ముఖ్యంగా సంచార జాతుల జీవన విధానం ఆగమ్య గోచరంగా ఉందన్నారు. బిజెపి హయాంలో పెరిగిన ధరలతో పేదలు బతికే పరిస్తితులు లేదన్నారు. అందుకోసం దేశంలోని అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ రావాలని కోరుకుంటున్నారని, అందులో భాగంగా టి పిసిసి లీగల్ సెల్ ఆధ్వర్యంలో ప్రజలందరు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతున్నామని తెలిపారు. పేదల పక్షాన నిలబడే కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలని వారు కోరారు. బిజెపిని ఓడించి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సి సమయం ఆసన్నమైందని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో టి.పిసిసి లీగల్ సెల్ స్టేట్ కన్వీనర్ ఎస్.ఎస్,రావు, పొన్నం రవీందర్ యాదవ్, రమణారావు, పుసుపులేటి ప్రసాద్, రాంబాబు, దౌలత్‌బిరాదర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిసి సాధికారత భవన్‌లో శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన ఉత్సవ నిర్వాహణ సమావేశం

**విశ్వకర్మలు హాజరు కావాలన్న అడ్ హక్ కమిటి చైర్మన్ కౌలె జగన్నాథం**

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃశ్రీ మద్విరాట్ వీర బ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాథన ఉత్సవ నిర్వహణలో భాగంగా ఉత్సవ నిర్వహణ కోసం ఈనెల 12వ తేదీ ఆదివారం కోఠిలోని బిసి సాధికారత భవన్‌లో విశ్వకర్మ ప్రతినిధుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆరాధన ఉత్సవ అడ్ హక్ కమిటి చైర్మన్ కౌలె జగన్నాదం తెలిపారు. ఈ సమావేశానికి విశ్వకర్మ ప్రతినిధులు హాజరై ఈనెల 17వ తేదీన ఉప్పల్ భగాయత్‌లోని విశ్వకర్మ ఆత్మ గౌరవ భవన ప్రాంగణంలో నిర్వహించతలపెట్టిన శ్రీ మద్విరాట్ వీర బ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన ఉత్సవ నిర్వాహణకు తగిన సూచనలు, సలహాలు అందజేయాలని ఆయన కోరారు.



## బీఆర్ఎస్‌కు ముస్లీమ్ మైనార్టీల సంఘీభావం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : బీ ఆర్ ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మా రావు గౌడ్ కు ముస్లీమ్ మైనా ర్టీ లు సంఘీభావం తెలిపాలని మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు.బీజేపీ కాంగ్రెస్ లు టీఆర్ ఎస్ ను టార్గెట్ చేస్తున్నారని అన్నారు.దానం నాగేందర్ పార్టీలు మారుతూ విశ్వాస నీయత లేదని అన్నారు.పద్మారావు ఉద్యమ నేత అని బీ ఆర్ ఎస్ పట్ల విధేయత ఇన్న నేత ప్రజా నేత అని అన్నారు.వివిధ పార్టీల నేతల వీడియో క్లిపింగ్స్ చూవుతూ పార్టీల మనోగతాలను వివరించారు.ఈ కార్య క్రమం లో ముషీరాబాద్ ఎం ఎల్ యే ముఠా గోపాల్ జై యువసేన /బీ ఆర్ ఎస్ యువ నేత ముఠా జయ సింహా వి.శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.ముస్లీమ్ మైనార్టీలు బీ ఆర్ ఎస్ కు సంఘీభావం తెలిపారు

**12 నుంచి ప్రశాంత్‌నగర్‌లో శ్రీ షిర్డి సాయిబాబా సంస్థాన్ వార్షికోత్సవ ఉత్సవాలు**

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం ప్రశాంత్‌నగర్‌లోని శ్రీ షిర్డి సాయిబాబా సంస్థాన్ 25వ వార్సికోత్సవ ఉత్సవాలు ఈనెల 12 వ తేదీ నుంచి 16వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు సంస్థాన్ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాలలో భాగంగా ఈ నెల 12వ తేదీన ఆదివారం సాయంత్రం గణపతి పూజ, పుణ్యాహవాచనము, పంచగవ్య స్థాపన కార్యక్రమాలతో ప్రారంభమవుతాయని తెలిపారు. 14న రాజరాజేశ్వరి భజన సమాజం వారిచే సంకీర్తన, 16వ తేదీన సకల దేవతా హోమం, సాయి దత్త హోమము, లక్ష్మీనారాయణ సహిత శివ పార్వుతుల శాంతి కళ్యాణము మధ్యాహ్నం అన్నసమారాధన కార్యక్రమాలు భక్తుల ఆనందోత్సవాల మద్య అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా వారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

## బిజెపితోనే అభివృద్ధి : అనిల్ జైన్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చెయ్యాలని అనిల్ జైన్ అన్నారు.



శనివారం హిమాయత్ నగర్ డివిజన్ లో ఓటర్లను కలుస్తూ బిజెపికి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సికింద్రాబాద్ లో బిజెపిని మరొకసారి గెలిపించాలని అనిల్ జైన్ పేర్కొన్నారు. బిజెపితోనే డెవలప్మెంట్ సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్, పందిర్ల ప్రసాద్, నరహరి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధికి, సంక్షేమానికి నిదర్శనం పదేళ్ల బీఆర్ఎస్ పాలన : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ**



దుండిగల్ మేజర్ న్యూస్ : కేసీఆర్ దార్శనిక పాలన, ప్రగతి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజా జీవితాల్లో మార్పు స్పష్టంగా కనపడుతోందని, గత ప్రభుత్వంలో చేపట్టిన అభివృఎద్ధి, సంక్షేమాల్లో తెలంగాణ మోడల్ దేశమంతా చర్చించుకునేలా చేసిందని, అభివృఎద్ధికి, సంక్షేమానికి నిదర్శనం పదేళ్ల బీఆర్ఎస్ పాలన అని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. శనివారం మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపల్ పరిధి మల్లంపేట్ లోని కేవిఆర్ కాలనీలో బి.ఆర్.ఎస్. పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మ రెడ్డి గెలుపు కొరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులతో కాలనీ సభ్యులును కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ శామీర్ పేట రంగయ్య, నాయకులు మాదాస్ నర్సింగ్ రావు, బెజ్గాం శ్రీను, సురారవు సాయి, నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, ఎంఐఎంను తరిమే శక్తి బీజేపీకే ఉంది : కేంద్ర హోంమంత్రి అమిత్ షా




హైదరాబాద్, మేజర్‌న్యూస్ :అయోధ్య రామమందిరం విషయంలో 70 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ నాన్చుతూ ఏమీ చేయలేక పోయిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శించారు. కానీ ప్రధాని మోడీ మాత్రం రెండోసారి అధికారంలోకి వచ్చాక ఐదేళ్లలో రామ్ మందిర నిర్మించారని హర్షం వ్యక్తంచేశారు. కనీసం ప్రాణ ప్రతిష్ట సమయంలోనూ కాంగ్రెస్ నేతలు పాల్గొన లేదని గుర్తుచేశారు. మజ్లిస్ ఓటు బ్యాంకుకు రేవంత్ రెడ్డి భయపడుతున్నారని ఆరోపించారు. బీజేపీ మాత్రం ఓటు బ్యాంకు కోసం ఎన్నడూ భయపడలేదని స్పష్టంచేశారు. తెలంగాణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయలేదని విమర్శించారు. మరో వైపు కాంగ్రెస్,బీఆర్ఎస్ రెండూ ఒకటే అని దుయ్యబట్టారు. కాంగ్రెస్, మజ్లిస్ ను రాష్ట్రం నుంచి తరిమే శక్తి బీఆర్ఎస్ కు లేదని, కేవలం బీజేపీ కే ఉందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి అడ్డా గా మారిందని ఫైర్ అయ్యారు.

సర్జికల్ స్ట్రైక్స్ గురించి రేవంత్ రెడ్డి తమాషాగా మాట్లాడుతున్నారని అమిత్ షా మండి పడ్డారు. సర్జికల్ సైక్స్ చేసే ధైర్యం కాంగ్రెస్ కు లేదన్నారు. సర్జికల్ స్ట్రైక్ ద్వారా పాకిస్తాన్ లోని ఉగ్రవాదులను ఏరిపారే శామని స్పష్టంచేశారు. చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా ఇవాళ వికారాబాద్ లో జరిగిన బీజేపీ జనసభలో ఆయన మాట్లాడుతూ.. పాక్ ఆక్రమిత ప్రాంతం భారత్ ఆధీనంలోనే ఉంటుందని, బీజేపీ ఉన్నంత వరకు పీఓకే ను పాకిస్తాన్ వశం కాకుండా చూస్తుందని తెలిపారు. కాశ్మీర్ ఎప్పటికీ భారత్ లో అంతర్భాగంగానే ఉంటుందన్నారు. తెలంగాణ ప్రజలకు కశ్మీర్ తో పని ఏమిటని రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, తెలంగాణ ప్రజలు కశ్మీర్ కోసం ప్రాణ త్యాగానికి సిద్ధ పడుతారని చెప్పారు. దేశంలో ఉగ్రవాద నిర్మూలనకు ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ మాత్రం ఉగ్ర వాదులను కాపాడుతూ వచ్చిందని ఆరోపించారు. ప్రధాని మోడీపై ఒక్క అవినీతి మరక లేదని, మోడీ కావాలో.. రాహుల్ గాంధీ కావాలో తేల్చుకోవాలి అని పిలువునిచ్చారు.

# మల్కాజిగిరిలో ఈటల రాజేందర్‌కే బీసీలు,ఎంబిసీలు, వికలాంగుల మద్దతు



సోమాజిగూడ/మేజర్ న్యూస్:బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వికలాంగుల పక్షపాతి,సబ్బండ వర్గాల పెన్నిధి లాంటి వ్యక్తి అయినా ఈటల రాజేందర్ ను మల్కాజ్గిరి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థిగా అభ్యర్థిత్వాన్ని స్వాగతిస్తూ ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీసీ సమాజ్ అధ్యక్షులు సంఘం సూర్యారావు, వికలాంగుల సంఘం అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు, ఎంబీసీ సంఘం అధ్యక్షులు పల్లె సత్యం వంశ రాజ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పట్ల ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు నాంది పలికిన ఈటలన్న బీసీలకు ఆత్మగౌరవ భవనాల రూపకల్పనలో, సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు సన్న బియ్యం ద్వారా పౌష్టిక ఆహారాన్ని అందించడానికి అయన ఎంతో కృషి చేశారనీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. పేదవాడు ఆపదలో ఉంటే నేనున్నాను అంటూ ప్రతి హృదయాన్ని తట్టిన ఈటెల కు మద్దతు ఇచ్చి అత్యధిక మెజారిటీతో రేపు 13 వ తేదీన జరగబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీ ద్వారా పార్లమెంటుకు పంపాలని తీర్మానించడం జరిగిందనీ బీసీ సమాజ్ అధ్యక్షులు సంఘం సూర్యారావు తెలిపారు. తెలంగాణలో ఎంబీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషిచేసి సంస్థను నెలకొల్పడానికి ఎనలేని కృషి సల్పిన ఈటల కు ఎంబిసీల మద్దతు ఎప్పటికీ ఉంటుందని పల్లె సత్యం వంశరాజ్ అన్నారు.వికలాంగుల పెన్షన్ ఉద్యమంలో తనదైన పాత్ర పోషించి ఎంతోమంది వికలాంగులకు తాను అండగా నిలిచి వారి జీవితాలలో వెలుగును నింపిన వ్యక్తి ఈటల రాజేందర్ అని ,వికలాంగులు అంటే తన గుండెల్లో ఉంచుకొని నిరుపేదలైన ఎంతో మంది దివ్యాంగులకు ఉద్యోగ, ఉపాధి అన్ని రంగాల్లో అండగా నిలిచిన వ్యక్తి ఈటెల రాజేందర్ కు మల్కాజిగిరిలో ఉండే దివ్యాంగులు వారి కుటుంబ సభ్యులు అందరూ కూడా ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని వికలాంగుల అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

# మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయాలి

**ఇందిరా రాజీవ్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు ఇమాంగారి అంజలయ్య విజ్ఞప్తి**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా గాంధీ, నెహ్రూ ,ఇందిర, రాజీవ్ ల విగ్రహాలను 200 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేయాలని ఇందిరా రాజీవ్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు ఇ మాంగారి అంజలయ్య కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం బషీర్ బాగ్, ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు... దేశ ప్రధాని నరేంద్ర మోడీ స్వాతంత్రం, దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ, నెహ్రూ, ఇందిర, రాజీవ్ లను అవమానించే రీతిలో పాలన సాగిస్తున్నాడని అన్నారు.తమ ప్రాంతం వాడైన పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి వీరి త్యాగాలను చరిత్ర పుటల్లో నుంచి చెరిపేయాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. అందుకే తాను గత నెల ఏప్రిల్ 11న సోనియా గాంధీని ఢిల్లీలో కలిసి తన విజ్ఞప్తిని తెలియపరిచానని అన్నారు. రూ. 5000 కోట్ల ఖర్చుతో ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ఈ నలుగురు త్యాగమూర్తుల విగ్రహాలను తన సొంత జిల్లా అయిన మహబూబ్నగర్లో ఏర్పాటు చేయాలని కోరినట్లు వెల్లడించారు. ఒక ట్రస్టు ద్వారా ఈ విగ్రహాల ఏర్పాటుకు కార్యాచరణను రూపొందించాలని కోరినట్లు చెప్పారు. తన విజ్ఞాపనపై స్పందించిన సోనియా గాంధీ పార్లమెంట్ ఎన్నికల అనంతరం జూన్ నెలలో మరల తనను కలవాలని చెప్పినట్లు వివరించారు. ఈ విషయముపై త్వరలో తాను మరలా సోనియాగాంధీని కలిసి తన విజ్ఞప్తిని గుర్తు చేయనున్నట్లు తెలిపారు. విగ్రహాలని తన సొంత జిల్లా లేదా దేశంలో ఎక్కడ నైనా ఏర్పాటు చేసేందుకు సోనియా గాంధీ ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ విషయంపై రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఆలోచన చేసి ఆ నలుగురు మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్: చంపాపేట్ డివిజన్ లోని మాధవ నగర్ కాలనీలో రెండవ రోజు కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెం పోట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కి మద్దతుగా చంపాపేట్ డివిజన్ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి వారికి ఎన్నికల రోజున మూడో నెంబర్ పై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ని గెలిపించుకొని ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి కి బహుమతిగా ఇచ్చి ఎల్బీనగర్ నియోజకవర్గం ఆయన అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు బత్తుల శ్రీనివాసరెడ్డి ,జంగయ్య గౌడ్ ,నారాయణరెడ్డి ,కార్తీక్ ముదిరాజ్, రఘు ,అర్జున్ ,రంజిత్ ,రాహుల్ ,చింటూ ,శరత్ ,దీపక్ ముదిరాజ్, కౌశిక్ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.



బాలల సందడి ః సూర్యచంద్ర సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఉద్యోగసంఘాల నేత పద్మాచారి ముఖ్యఅతిథి హాజరై సాంస్కృతిక వేడుకల్లో పాల్గొన్న బాలలను అభినందించారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# ఎం.డి.లైన్స్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించిన మజ్లిస్ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃకార్వాన్ నియోజకవర్గంలోని ఏం.డి.లైన్స్‌లో జల్సా ఈ ఆమ్ సభలో కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మజ్లీస్ పార్టీ అభ్యర్థి,పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ పాల్గొని మే,13వ తేదిన జరిగే లోక్‌సభ ఎన్నికల్లో పతంగ్ పార్టీ గుర్తుకే ఓటువేసి మరోసారి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొఘల్‌నగర్‌లో ఏర్పాటు చేసిన పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొన్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ఃహైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం మజ్లీస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీకి మద్దతుగా శుక్రవారం రాత్రి కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ కార్వాన్ రింగ్ రోడ్డులోని మొఘల్‌నగర్‌లో ఏర్పాటు చేసిన పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతబస్తీ మరింత అభివృద్ధి చెందాలంటే తిరిగి అసదుద్దీన్ ఓవైసీనినే భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, మహబూబ్ ప్యాలెస్ అధినేత మహ్మద్ రఫీఖ్ భాయ్,పార్టీ కార్యకర్తలు,బస్తీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బస్తీవాసులు వారిని ఘనంగా సత్కరించారు.

# దానం నాగేందర్‌ను గెలిపించాలి : మురళి గౌడ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : కేవలం రెండు రోజులు ఎన్నికలకు సమయం మిగిలిన ఉన్నా, అన్ని పార్టీల నాయకులు, నేతలు, కార్యకర్తలు తమదైన శైలిలో తమ అభ్యర్థిని గెలిపించడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో ముఖ్యంగా సికింద్రాబాద్ నియోజకవర్గంలో నుంచి కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేంద్ర ను గెలిపించడానికి, మాజీ కార్పొరేటర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే గుర్రం మురళి గౌడ్ గత వారం నుంచి తనదైన శైలిలో దానం నాగేంద్ర ని గెలిపించడానికి ప్రచారం చేస్తున్నారు. ముఖ్యంగా బైక్ ర్యాలీ, సమావేశం, ఇంటింటికి ప్రచారం ఎన్నికల ప్రచారానికి చివరి రోజు శనివారం యూసుఫ్ గూడా డివిజన్ కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియం దగ్గర భారీ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ విజయం కోసం ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేసి అధికం మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మురళీగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో ప్రజల మనసులో చెరగని ముద్ర వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో కూడా తమ కాంగ్రెస్ అభ్యర్థులు అధిక సంఖ్యలో విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు మహమ్మద్ హాంథం, శ్రీనివాస్ గౌడ్, రమేష్, కనకదుర్గ, ఏం. లక్ష్మణ్, వెంకట్ రెడ్డి, వినోద్ కుమార్, యాదగిరి, రమేష్ మొదలైన వారు పాల్గొన్నారు.

# నోటు రహిత ఓటుతోనే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది

## అఖిలభారత వెనుకబడిన ప్రజల సునామీ పార్టీ జాతీయ అధ్యక్షులు సిహెచ్ భూపాల్ గౌడ్



హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఓటును నోటుకు అమ్ముకోకుండా స్వచ్ఛందంగా ఓటు వేయాలని అప్పుడే ప్రజాస్వామ్యం పెరగవెల్లుతుందని అఖిలభారత వెనుకబడిన ప్రజల సునామి పార్టీ జాతీయ అధ్యక్షులు సిహెచ్ భూపాల్ గౌడ్ అభ్యర్థించారు. ఈ మేరకు తాను బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రిటైర్డ్ డిసిపి బద్రీనాథ్ తో కలిసి మాట్లాడారు. తన పార్టీ తరవున సికింద్రాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా ఉంగరం గుర్తుపై పోటీ చేస్తున్నానని వెల్లడించారు. తనను గెలిపిస్తే ప్రజలకు సేవ చేసేందుకు 24 గంటలు అందుబాటులో ఉంటానని చెప్పారు. అవినీతి లేని బంధుప్రీతి లేని పాలన అందించేందుకు తాను సిద్ధమని ప్రకటించారు. ఓటును నోటుకు అమ్ముకోవద్దని అలా చేస్తే లంచం తీసుకున్నట్లేనని అన్నారు. ఇప్పుడున్న పార్టీలన్నీ డబ్బులు పంచి ఎన్నికల్లో గెలిచి అవినీతిలో కూరుకు పోతున్నాయని గుర్తు చేశారు. ఈ విషయాలను ప్రజలకు తెలియజేయడంలో ఎలక్షన్ కమిషన్ సైతం విఫలమైనట్లు వెల్లడించారు. ప్రస్తుతం రాజ్యాంగం చట్టాలు అగ్రకులాలకు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. దేశంలో 70 కోట్ల జనాభా ఉన్న బీసీలు ఈ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించుకుంటే నిజమైన ప్రజాస్వామ్యం గెలిచినట్లు అవుతుందని అన్నారు. ప్రధాన పార్టీ అభ్యర్థులందరికీ సెక్యూరిటీ అందజేస్తున్న ఎలక్షన్ కమిషన్ తన విషయంలో చిన్నచూపు చూస్తుందని ఆవేదన చెందారు. తన సెక్యూరిటీపై డిజిపి ఆర్డర్స్ ఇచ్చిన లోకల్ అధికారులు వాటిని పాటించడం లేదని ఆక్రోషించారు. తన పార్టీ కూడా ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం రిజిస్టర్ అయిన పార్టీయేనని, కానీ తన విషయంలో మిగిలిన పార్టీల అభ్యర్థులకు భిన్నంగా ప్రవర్తిస్తుండడం తనకు బాధగా ఉందని వాపోయారు. ఈ తారతమ్యాలు పోవాలంటే ఓటర్లు నిజమైన నాయకులను ఎన్నుకున్నప్పుడే అంబేద్కర్ కలలుగన్న ప్రజాస్వామ్యానికి అర్థం చేకూరుతుందని వెల్లడించారు. కనుక ప్రజలు సికింద్రాబాద్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఉంగరం గుర్తుపై తమ ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# బిజెపికి మద్దతు తెలిపిన ముస్లిం రాష్ట్రీయ మంచ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దేశాన్ని విశ్వ గురువుగా నిలిపిన బిజెపికి ముస్లింల తరవున మద్దతు తెలువుతున్నామని ముస్లిం రాష్ట్రీయ మంచ్ నేతలు ప్రకటించారు. శనివారం హైదర్గూడా, ఎన్ఎస్ఎస్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.. కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రధాని మోడీపై ఎన్నికల ప్రచారంలో తమ అక్కసును వెళ్లగక్కడం ఆందోళనకరంగా ఉందని అన్నారు. ముస్లింలు అడగని రిజర్వేషన్లను కల్పిస్తామంటూ కాంగ్రెస్ నేతలు వివిధ రాష్ట్రాల్లో అసత్య ప్రచారం చేయడం తమను ఆశ్చర్యపరుస్తుందని అన్నారు. తమ జాతి అభివృఎద్ధి చెందాలి అంటే నాణ్యమైన విద్య, వైద్యం అందుబాటులో ఉంటే చాలు అని అన్నారు. ఇవి రెండు .. బీజేపీ పాలనలోనే తమకు సాధ్యమవుతుందని చెప్పారు. ప్రధాని మోడీ అనని రిజర్వేషన్ల తొలగింపు నాటకంతో కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నట్లు చెప్పారు. దేశంలో సోదర భావంతో కలిసి ఉంటున్న హిందూ, ముస్లింల మధ్య కాంగ్రెస్ తన మాటలతో వైరుధ్యాన్ని పెంచుతుందని చెప్పారు. బిజెపి పార్లమెంట్ అభ్యర్థులైన కిషన్ రెడ్డి, మాధవి లత లను ఈ ఎన్నికల్లో గెలిపించాలని నగరంలోని ముస్లింలకు పిలువునిచ్చారు. రాష్ట్రంలోని ముస్లింలు సైతం బిజెపి అభ్యర్థుల గెలువుకు అండగా నిలవాలని కోరారు. ఈ సమావేశంలో ముస్లిం రాష్ట్రీయ మంచ్ జాతీయ కన్వీనర్ లు ఇలియాజ్ అహ్మద్, అబూబకర్ నక్వి, రీజనల్ కన్వీనర్ ఎండి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాచుపల్లిలో మరణించిన ప్రవాసి కూలీలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

## జన్ సేవ సంఘ్ నేతల డిమాండ్




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బాచుపల్లి లో బిల్డర్ నిర్లక్ష్యంతో భవన శిధిలాల కింద పడి మరణించిన 7 మంది ప్రవాసి కూలీలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని జన్ సేవా సంఘం నేతలు డిమాండ్ చేశారు. శనివారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షులు ఆర్.పి.సింగ్, ప్రధాన కార్యదర్శి రాజీవ్ రంజన్ చౌబే లు ఇతర నేతలతో కలిసి మాట్లాడారు... బిల్డర్ నిర్లక్ష్యం కారణంగా మరణించిన ప్రవాసి కూలీలకు రూ. 50 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ. 20 లక్షలు నష్టపరిహారంగా ప్రభుత్వం చెల్లించాలని కోరారు. తాము సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా వారు నివసిస్తున్న ప్రాంతం తమకు ఆశ్చర్యాన్ని కల్పించిందని అన్నారు. బిల్డర్ వారు నివసించేందుకు కనీస వసతులు సైతం కల్పించకుండా, జంతువుల కంటే హీనంగా వారి పట్ల ప్రవర్తించాడని అన్నారు. ప్రవాసి కూలీలు చనిపోతే వీరి మరణం పై రాష్ట్రములోని ఏ ఒక్క ప్రధాన పార్టీ నోరు మెదపకపోవడం దురదృఎష్టకరమని ఆవేదన చెందారు. ఇతర రాష్ట్రాల నుంచి నగరానికి వచ్చి కూలీలుగా పనిచేస్తున్న వారి పట్ల గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు హెచ్ఎండిఏ పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. నిత్యం ఇటువంటి ప్రమాదాలు నగరంలో జరుగుతున్న జిహెచ్ఎంసి నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండటం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో వలస కూలీలుగా పనిచేస్తున్న వారి పట్ల ప్రవాశీల పాలసీ తెచ్చి వారి సంక్షేమానికి భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రవాసి కూలీల సంక్షేమం పట్ల ప్రధాన పార్టీలు తమ విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకోకపోవడం తమను గాయపరిచిందని అన్నారు. కనుక రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రవాసి కూలీల మద్దతు ఏ పార్టీకి ఉండదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో తమ సంక్షేమానికి అండగా నిలిచే పార్టీకే తమ మద్దతు ఉంటుందని వెల్లడించారు. ఈ సమావేశంలో ట్రెజరర్ బినిత్ కుమార్ సింగ్, సెంట్రల్ జోన్ అధ్యక్షులు సుసీర్ శ్రీ వాత్సవ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎండి మునావర్, హరి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి – ఈటల జమున



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :మల్కాజ్గిరి ఎన్నికల ప్రచారం చివరి రోజు అయిన శనివారం చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న బైరమల్ గూడ మహిళా భవన్ ఎన్నికల ప్రచారంలో ముఖ్య అతిథులుగా ఈటల జమున పాల్గొన్నారు. జై బీజేపీ నినాదాలతో అడుగడుగున ఈటల జమున కి నిరాజనాలు పలికిన వివిధ మహిళా సంఘం సభ్యులు బీజేపీ శ్రేణులు స్థానికులు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యమకారులు ప్రతిక్షణం అభివృఎద్ధి కోసం పాటుపడే వ్యక్తిత్వమున్న ఈటల రాజేందర్ అని, ఈటల రాజేందర్ ని గెలిపిస్తే ప్రధాని మోదీ తో మాట్లాడి మల్కాజ్ గిరి కి కావాల్సిన నిధులు అన్నీ తీసుకొస్తాడని నియోజకవర్గం డివిజన్ అభివృఎద్ధి చెందుతుందని తెలియజేశారు.ప్రపంచమంతా మోదీ మోదీ అంటుంది ఈ ఎన్నికలు దేశం కోసం మోడీ ప్రధాని కావడానికి జరుగుతున్న ఎన్నికలు .నిరంతరం సబ్బండ వర్గాల ప్రజల కోసం,మహిళల సాధికారత కోసం విద్యార్థుల కోసం పేద వర్గాల కోసం పనిచేస్తూనే ఉండే నాయకుడు.సుభిక్ష సుస్థిర ప్రశాంతమైన దేశం కోసం మోదీ ని, ఈటల రాజేందర్ ని నిండుమనసుతో ఆశీర్వది కమలం వువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ మహిళా నాయకురాలు రజిత, బిజెపి మహిళ నాయకురాలు కవిత, బిజెపి చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు పొరెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి, లింగాల దశరథ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్, కృఎష్ణ గౌడ్, శ్రవణ్ కుమార్, బాలకృఎష్ణ రెడ్డి, మల్లేష్ గౌడ్, శ్రీకాంత్, తిరుపతి, వేణుగోపాల్, శ్రీధర్ గౌడ్, మల్లేష్, కోయిలకొండ సాయి, స్వామి గౌడ్, బసంత్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆఖరి రోజు ఇంటింటా ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి శనివారం సాయంత్రంతో తెర పడనుంది. ఈ నెల 13న ఎన్నికలు జరగనున్నాయి. నిబంధన ప్రకారం పోలింగ్కు 48 గంటల ముందు ప్రచారం ముగించాలి. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం 6 గంటలతో అభ్యర్థుల ప్రచారం ముగియనుంది. సోమవారం లోక్ సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మల్కాజిగిరి నియోజకవర్గం నుండి ఎం.పి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పట్నం సునీతా మహేందర్ రెడ్డికి మద్దతుగా నిర్వహిస్తున్న ఇంటింటా ప్రచారం కార్యక్రమంలో ఆఖరి రోజైన నేటి సాయంత్రం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ .ఎం.సి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 33 వ డివిజన్ లోని దుర్గా మాత ఆలయం వద్ద పూజా కార్యక్రమం నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. 33వ డివిజన్ అధ్యక్షులు సర్ల లక్ష్మన్న కే.ఎస్.ఆర్ ని శాలువాతో సత్కరించిన అనంతరం 33వ డివిజన్ మొదలుకుని, 32, 31 వ డివిజన్లలో ప్రచారం కొనసాగించారు. ఈ ప్రచారంలో భాగంగా కే. ఎస్.ఆర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు తీర్చాలంటే, అండదండగా ఉండే ఆపన్న హస్తం కావాలన్నారు. గత పదిహేను రోజులుగా సాగిస్తున్న ప్రచార కార్యక్రమానికి ప్రజలు ఇచ్చిన ఆదరణ మొదటి రోజు నుండి నేటివరకు తగ్గకుండా ఉండడం విశేషమన్నారు. మైనంపల్లి హనుమంత్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో 33వ డివిజన్ అధ్యక్షులు సర్ల లక్ష్మన్న, ఉపాధ్యక్షులు ఎన్.బాలకృఎష్ణ, 32వ డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, 31 వ డివిజన్ అధ్యక్షులు పితాని శ్రీనివాస రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొలన్ శీనన్న అభిమానులు , కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

# కాంగ్రెస్కు తోడుగా క్రైస్తవులు నిలవాలి

## భారత్ క్రిస్టియన్ కౌన్సిల్ నేతలు వెల్లడి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాహుల్ గాంధీకి మద్దతుగా క్రైస్తవులు నిలబడాలని, క్రైస్తవులు ఏ పార్టీలో ఉన్న సెక్యులర్ కాంగ్రెస్ కు ఓటు వేయాలని భారత్ క్రిస్టియన్ కౌన్సిల్ నేతలు పిలువునిచ్చారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సైతం తామంతా అండగా నిలబడతామని వారు వెల్లడించారు. శనివారం బషీర్బాగ్ ,ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.. క్రైస్తవ సహోదరులంతా రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పద్ధతి ప్రకటిస్తున్నామని అన్నారు. పది సంవత్సరాలు మోడీకి దేశ ప్రధానిగా అవకాశం ఇస్తే ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తూ క్రైస్తవులకు రక్షణ లేకుండా చేశాడని ఆవేదన చెందారు. మణిపూర్ లో జరుగుతున్న ధమనకాండపై దేశ ప్రధానిగా మోడీ నోరు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. రిజర్వేషన్ల రద్దు సిఏఏలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని చెప్పారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ సెక్యులర్ పార్టీ అయినా కాంగ్రెస్కు మాత్రమే ఓటు వేయాలని అన్నారు. దేశంలో కాంగ్రెస్ వస్తేనే మైనారిటీల హక్కులకు రక్షణ కలుగుతుందని నొక్కి చెప్పారు. క్రైస్తవులు ఐక్యమత్యంతో పార్టీలకు అతీతంగా కాంగ్రెస్కు ఓటు వేస్తే 16 ఎంపీ సీట్లు సునాయాసంగా గెలుస్తుందని అన్నారు. కనుక ఈ ఎన్నికల్లో బిజెపికి బుద్ధి చెప్పి ఇండియా కూటమికి క్రైస్తవ సహోదరులు అండగా నిలవాలని అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోని అమ్మకు 16 ఎంపీ సీట్లు గెలిపించి కానుకగా ఇవ్వాలని కోరారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి క్రైస్తవుడు ఓటు వేయాలని పిలువునిచ్చారు. తెల్లవారిని తరిమిన మనం బిజెపి ని కూడా తరమాలని ప్రకటించారు. ఈ సమావేశంలో తెలంగాణ క్రైస్తవ మైనారిటీ కోఆర్డినేటర్ ఎస్టర్ రాణి, బిషప్ భాస్కర్, రాధా మాథ్యూస్, టిపిసిసి మైనారిటీ కార్యదర్శి కెనడి,నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భరత్, టిపిసిసి సెక్రెటరీ వెంకట్రాజ్, భరత్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజుల పాటూ రేడియాలజీలోని పలు కీలక అంశాలపై డా. గ్యాన్ పి లాల్ సదస్సు



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; తెలంగాణా చాప్టర్ ఆఫ్ ఇండియన్ రేడియాలజికల్ ఇమేజింగ్ అసోసియేషన్, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్స్టిట్యూట్ సంయుక్త ఆధ్వర్యంలో డా. గ్యాన్ పి లాల్ సదస్సును బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్స్టిట్యూట్ కు చెందిన ఆడిటోరియంలో జరుగుతోంది. ఈ సదస్సును ఇండియన్ రేడియాలజికల్ ఇమేజింగ్ అసోసియేషన్ వారి ఆర్థిక సహాయంతో ఇండియన్ కాలేజి ఆఫ్ రేడియాలజీ ఇమేజింగ్ నిర్వహిస్తున్నారు. శనివారం, ఆదివారం లలో రెండు రోజుల పాటూ నిర్వహించబడే ఈ సదస్సు ప్రత్యేక ప్రారంభోత్సవ కార్యక్రమంలో మొదలైంది. జసాంప్రదాయ పద్ధతిలో జ్యోతి ప్రజ్వలన ద్వారా ఈ రెండు రోజుల సదస్సు ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. ఎ అంబరసు, ఛైర్మన్, ఇండియన్ కాలేజీ ఆఫ్ రేడియాలజీ ఇమేజింగ్ డా. యల్ మురళీకృాఎష్ణ, సెక్రటరీ, ఇండియన్ రేడియాలజికల్ ఇమేజింగ్ అసోసియేషన్ వారు ముఖ్య అతిథిలుగా హాజరవ్వగా బసవతారకం సీఈఓ డా. కె కృాఎష్ణయ్య, అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డా. కె కృాఎష్ణయ్య మాట్లాడుతూ వ్యాధి నిర్ధారణలో రేడియాలజీ పాత్ర ఎంతో కీలకమన్నారు. ఆధునిక శాస్త్ర సంకేతిక విజ్ఞానం వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న తీరు వైద్యులకు సవాలుగా మారుతోందన్నారు. అందుబాటులోనికి వస్తున్న ఆదునిక విజ్ఞానాన్ని ఎప్పటికవుడు తెలుసుకొంటూ రోగులకు మంచి సేవలు అందించాలని సూచించారు. అలానే తమ తమ అనుభవాలను ఇతరులతో ఆర్టికల్స్ ను పబ్లిష్ చేయడం ద్వారానే కాకుండా ఇలాంటి సదస్సుల ద్వారా పంచుకోవాలని అంటూ హాస్పిటల్ పరిశోధనా విభాగం ఈ దిశగా ఎంతో కృాఎషి చేస్తుందని వివరించారు.డా. యల్ మురళీకృాఎష్ణ, సెక్రటరీ, ఇండియన్ రేడియాలజికల్ ఇమేజింగ్ అసోసియేషన్ మాట్లాడుతూ సంస్థ ఏటా వైద్యుల కోసం నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలను వివరించారు. అంతే గాకుండా సంస్థ సభ్యులుగా ఉన్న వైద్యులకు ఎన్నో సదుపాయాలు కలిపిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళా వైద్యులకు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. తద్వారా వైద్యులు ఎప్పటికవుడు కొత్త పరిజ్ఞానాన్ని అందివుచ్చుకోవడానికి దోహదపడుతోందని వివరించారు. అనంతరం డా. ఎ అంబరసు, ఛైర్మన్, ఇండియన్ కాలేజీ ఆఫ్ రేడియాలజీ ఇమేజింగ్ వారు మాట్లాడుతూ దేశంలో రేడియాలజీ విభాగానికి చెందిన అంశాలపై అవగాహన మరియు ఆధునిక పరిజ్ఞానాన్ని ఎప్పటికవుడు వైద్యులకు అందించడానికి తీవ్రంగా కృాఎషి చేస్తోందని వివరించారు. ఇలాంటి సదస్సులు మరిన్ని నిర్వహిస్తామని వెల్లడించారు.అంతకు ముందు హెచ్ఓడి డా కె వీరయ్య, రేడియలజీ విభాగం, కార్యక్రమానికి హాజరైన వారికి స్వాగతం పలికారు. ప్రారంభోత్సవ కార్యక్రమానంతరం నేడు మొదటి రోజు రేడియాలజీ కి చెందిన పలు సాంకేతిక అంశాలపై నివుణులైన వైద్యులు ప్రసంగించారు. హాజరైన వైద్యులు, వైద్య విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు లేవనెత్తిన సందేహాలను సమాధానమిచ్చారు. రేవు రెండో రోజు సదస్సు కొనసాగి సాయంత్రం ముగియనుంది. ఈ కార్యక్రమం లో డా. ఎ అంబరసు, ఛైర్మన్, ఇండియన్ కాలేజీ ఆఫ్ రేడియాలజీ ఇమేజింగ్ డా. యల్ మురళీ కృాఎష్ణ, సెక్రటరీ, ఇండియన్ రేడియాలజికల్ ఇమేజింగ్ అసోసియేషన్ డా అమిత్ దిసావల్, సెక్రటరీ, ఇండియన్ రేడియాలజికల్ ఇమేజింగ్ అసోసియేషన్ డా. టి రమేష్, ప్రెసిడెంట్, తెలంగాణ చాప్టర్, ఇండియన్ రేడియాలజికల్ ఇమేజింగ్ అసోసియేషన్ డా పి కృాఎష్ణ మోహన్, సెక్రటరీ, తెలంగాణా చాప్టర్, ఇండియన్ రేడియాలజికల్ ఇమేజింగ్ అసోసియేషన్ లతో పాటూ ఇండియన్ రేడియాలజికల్ ఇమేజింగ్ అసోసియేషన్ మరియు తెలంగాణా చాప్టర్ ఇండియన్ రేడియాలజికల్ ఇమేజింగ్ అసోసియేషన్ కు చెందిన ఆఫీర్ బేరర్లు, రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# కొండాపై కాంగ్రెస్ కుట్రలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః పోలింగ్ సమయం దగ్గర పడుతున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ కుట్రలకు తెరలేపింది. చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ఎలాగైనా ఓడించేందుకు నీచ రాజకీయాలు మొదలు పెట్టింది. ఇందులో భాగంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి కమలం వువ్వు గుర్తు ఈవీఎం పై రెండవ స్థానంలో ఉండగా.. నాలుగో స్థానంలోని కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఓటు వేయాలంటూ ఫేక్ న్యూస్ ను సోషల్ మీడియాలో రిలీజ్ చేసింది. చేవెళ్ల ప్రజలను అయోమయానికి గురి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఫేక్ ప్రచారానికి తెరలేపింది. ఈ విషయాన్ని గమనించిన భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ కుట్రలపై ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేసింది. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి సతీమణి కొండా సంగీత రెడ్డి స్వయంగా బి ఆర్ కే భవన్ కి వెళ్లి రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజుకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. సోషల్ మీడియాలో సర్కులేట్ అవుతున్న తప్పుడు ప్రచారాన్ని వెంటనే అడ్డుకోవాలని, కుట్రకు కారణమైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా బరిలో నిలిచిన నకిలీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అసలు ప్రచారంలో ఎక్కడ కనిపించలేదని, నిజమైన అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని దెబ్బతీయాలని కుట్రలో భాగంగానే ఈ తతంగం జరుగుతుందని ఆమె ఆరోపించారు. ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి కి అసలు ఎలక్షన్ కమిషన్ నాలుగవ స్థానాన్ని కూడా కేటాయించలేదని కొండా సంగీత రెడ్డి స్పష్టం చేశారు.

## స్వేచ్ఛగా-నిష్పక్షపాతంగా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలి : జనరల్ అబ్జర్వర్ పి.ఐ. శ్రీవిద్య



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃపార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగింపు దశకు దశకు వస్తున్న నేపథ్యంలో ఈ చివరి గంటలు ఎంతో కీలకమైనవని,ఎన్నికలు స్వేచ్ఛగా,నిష్పక్షపాతంగా,ప్రశాంతంగా జరిగేలా పకడ్బందిగా నిర్వహించాలని హైదరాబాద్ నియోజకవర్గం జనరల్ అబ్జర్వర్ పి.ఐ. శ్రీవిద్య అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏ.ఆర్.ఓ.,ఏ.సి.పి.,నోడల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నియమ నిబంధనల మేరకు ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా జరిగేలా ఏ.ఆర్.ఓ.లు,ఏ.సి.పి.లు,పోలింగ్ సిబ్బంది పకడ్బందిగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక వసతులు ఫర్నిచర్,తాగునీను,కరెంట్, టాయిలెట్స్, షామియానా, కూలర్లు ఏర్పాటు చేయాలన్నారను. ఎన్నికల విధుల్లో ఉన్న పోలింగ్ సిబ్బందికి భోజన ఏర్పాట్లు చేయాలన్నారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసిజర్ (ఎస్.ఓ.పి.)ను ఖచ్చితంగా అనుసరించాలని, ఎఫ్.ఎస్.టి.,ఎస్.ఎస్.టి.,ఎస్.సి.సి. పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆమె తెలిపారు. హైదరాబాద్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి ప్రసంగిస్తూ ఎన్నికల్లో చివరి గంటలు ఎంతో కీలకమైనవని,ఈ.వి.ఎం.ల నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశంను వీడియోగ్రాఫి చేయాలని ఆయన సూచించారు. ఈ.వి.ఎం.ల నిర్వహణ ఎంతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు. మే,11 సాయంత్రం 5గంటలనుంచి మే,13 సాయంత్రం 6.00 గంటలవరకు ఏలాంటి రాజకీయ ప్రచారం,పాదయాత్రలు జరుగకుండా చూడాలని,ప్రచార సామాగ్రిని సీజ్ చేయాలన్నారు. మద్యం దుకాణాలను మూసివేయాలని, ఎన్నికల కమీషన్ నియమ నిబంధనల మేరకు కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఈ.వి.ఎం. మిషిన్లను పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్ళేందుకు వాహనాల పరిస్థితిని ముందుగానే సెక్టోరల్ అధికారులు పరిశీలించాలన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రానికి 200 మీటర్లవరకు ఏవరుకూడా గుడిగూడవద్దని,100 మీటర్లలోపు నిలబడకుండా ఏ.ఆర్.ఓ.లు ,పోలీస్ అధికారులు చూడాలన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలవద్ద ప్రింటర్‌లను అనుమతించవద్దని,పోలింగ్ కేంద్రాల్లో గుర్తింపు కారులు లేకుండా అనుమతించవద్దని ఆయన తెలిపారు. శాంతియుతంగా ఏన్నికల నిర్వహణ జరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో డి.సి.పి. స్నేహ మెహ్రా,డి.ఆర్.ఓ. వెంకటాచారి, ఏ.ఆర్.ఓ.లు,ఏ.సి.పి.లు,నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రంజిత్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు - కె.వి.ఆర్

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిపై ఫైర్ అయ్యారు ఆయన ప్రత్యర్థి, బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. శనివారం అయన వికారాబాద్ పట్టణంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డిమాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తోపాటు ఆ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి దిగజారుడు రాజకీ యాలకు పాల్ప డుతు న్నాడని ఆరోపిం చారు. ఆయన ఎన్ని కుట్రలు చేసినా చేవెళ్ల ప్రజలంతా కులమతాలకు అతీతంగా తనకి మద్దతుగా నిలుస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. తన పేరిట పదిమంది అభ్యర్థులను నిలబెట్టి ప్రజలను అయోమయానికి గురి చేయాలని చూస్తున్నాడని, రంజిత్ రెడ్డి కుట్రలను చేవెళ్ల ప్రజలు సమర్థవంతంగా తిప్పికొడతారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో 12 సీట్లలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు విజయం సాధించబోతున్నారని ఆయన అన్నారు. వికారాబాద్ లో నిర్వహించిన అమిత్ షా సభ గ్రాండ్ సక్సెస్ అయిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. మే 13న ప్రజలంతా స్వచ్ఛందంగా తరలి వచ్చి ఈవీఎం మిషన్ పై 2వ స్థానంలో ఉన్న కమలం వువ్వు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోరారు. ఈ మీడియా సమావేశంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, పలువురు బిజెపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యకర్తలే నిజమైన దేశ భక్తులు : కొండా సంగీతా రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః భారతీయ జనతా పార్టీ కార్యకర్తలే నిజమైన దేశ భక్తులన్నారు కొండా సంగీతా రెడ్డి. శనివారం ఉదయం ఆమె రాజేందర్నగర్ నియోజకవర్గంలో పర్యటించారు. నార్సింగ్ లోని ప్రెస్టీజ్ హై ఫీల్డ్స్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ గేటెడ్ కమ్యూనిటీలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు బీజేపీలో చేరారు. వారికి కొండా సంగీతా రెడ్డి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ చతురత, సాహసోపేత నిర్ణయాలతో ఇవాళ భారతదేశంలో ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిందన్నారు. మరోసారి ప్రజలంతా మోదీ సర్కారు ఏర్పాటుకు కృాఎషి చేసి దేశాభివృాఎద్ధిని కొనసాగించడంలో భాగం కావాలన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డిగారు బీజేపీ నాయకులు, కార్యకర్తల బలంతో విజయం సాదించబోతున్నారని, ఆయన గెలిచిన వెంటనే కార్యకర్తలకు మంచి సంక్షేమ పథకాలను అందిస్తారని సంగీతా రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజేందర్నగర్ నియోజకవర్గ బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## కేవీఆర్‌కు మద్దతు పలికిన ఆర్య వైశ్యులు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః సార్వత్రిక ఎన్నికల వేళ బీజేపీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి అన్ని వర్గాల ప్రజల నుంచి మద్దతు వెల్లువెత్తుతోంది. తాజా చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ లోని ఆర్య వైశ్యులు ఆయనకు మద్దతు తెలిపారు. శేరిలింగంపల్లిలో నిర్వహించిన నియోజకవర్గ ఆర్య వైశ్య ఆత్మీయ సమ్మేళనంలో కేవీఆర్ సతీమణి కొండా సంగీతా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతు పలికిన ఆర్య వైశ్య సంఘం నాయకులు, సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. మే 13న జరిగే పోలింగ్ లో భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజలందరి మద్దతు చూస్తుంటే కొండా విశ్వేశ్వర్ రెడ్డిగారి మెజారిటీ 3లక్షలు దాటుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించడం ద్వారా కేంద్ర ప్రభుత్వ నిధులతో చేవెళ్లను అభివృాఎద్ధి పథంలో నడిపించొచ్చని కొండా సంగీతా రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, నియోజకవర్గ బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# 'చామర్తి' ప్రచారం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :గాంధీనగర్‌లో బీజేపీ ప్రచారం నిర్వహించింది. రిటైర్డ్ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు, బీజేపీ నేత చామర్తి వాణీశ్వరశాస్త్రి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.కరపత్రాలను పంచారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి గెలుపు ఖాయమని చామర్తి వాణీశ్వరశాస్త్రి పేర్కొన్నారు.

## చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి

# గెలుపు వ్యూహాలపై స్రవంతి ఆలోచన

- చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- సతీమణి సంగీతా విశ్వేశ్వర్ రెడ్డితో చర్చలు
- కదన రంగంలో దూకిన మహిళా నేత
- యుద్ధంలో గెలవాల్సిందేనని సూచన



హైదరాబాద్, మేజర్ న్యూస్: చేవెళ్ల పార్లమెంట్ నియోజ కవర్గంలో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలువు కోసం గత 45 రోజులుగా విస్తృఎత ప్రచారానికి శ్రీకారం చుట్టారు రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి కార్యదర్శి



చెన్నమనేని స్రవంతి. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చెన్నమనేని స్రవంతి విహాత్మకంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తరవున ప్రజల్లోకి వెళ్లాలని కేంద్ర ప్రభుత్వం తరవున అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరి స్తూనే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలని ఏకంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీ మణి సంగీత విశ్వేశ్వర్ రెడ్డికి సూచించారు. రాజకీయాలు రాజకీయాలే ధర్మం సనాతన ధర్మమే, వ్యవస్థలో అన్ని వర్గాలను కలువుకుపోయి చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం కైవస చేసుకోవడానికి అన్ని వర్గాలను ఏకం చేసి గెలుపొందే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన చేవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి కొండా సంగీతా విశ్వేశ్వర్ రెడ్డి చిన్నమనేని స్రవంతి సూచనలకు ఏకీభవిస్తూ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని చెప్పడం విశేషం. రాజకీయాలంటే సేవా తత్పరత, ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యమని తెలిసిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి కుటుంబం పేద ప్రజానీకానికి సేవలు అందించాలన్న సదుద్దేశంతోనే రాజకీయాల్లో కొనసాగుతున్నట్లు ఈ సందర్భంగా సంగీత విశ్వేశ్వర్ రెడ్డి చెన్నమనేని స్రవంతికి వివరించారు.

## అభివృద్ధిని చూసి ఓటెయ్యండి కిషన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి : కావ్య కిషన్ రెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని బౌద్ధ నగర్ డివిజన్‌లో శనివారం ఇంటింటికి బొట్టు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని కావ్య కిషన్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధిని చూసి ఓటెయ్యండి కిషన్ రెడ్డి గత ఐదు సంవత్సరాల నుంచి నిర్విరామంగా దేశం కోసం సికింద్రాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో సేవలందిస్తున్నారు రాబోవు కాలంలో కూడా మరింత సేవ చేసే భాగ్యం కల్పించాలని ఈ సందర్భంగా ప్రజలను కావ్య కిషన్ రెడ్డి కోరారు . శనివారం రోజున డివిజన్‌లలో ప్రతి బూత్‌లో కూడా మహిళా కార్యకర్తలతో ఇంటింటికి బొట్టు కార్యక్రమం నిర్వహించారు బొట్టు కార్యక్రమంలో చూస్తుంటే కిషన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో మహిళలు గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని ఆమె తెలియజేశారు ప్రతి ఒక్క సోదరి సోదరుడు కిషన్ రెడ్డికి ప్రతి ఒక్కరు ఓటు వేయాలని విన్నవించారు. ఈకార్యక్రమంలో స్థానిక నగర్ డివిజన్ అధ్యక్షులు హనుమంతు



ముదిరాజ్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే సారంగపాణి కాంటెస్ట్ కార్పొరేటర్ కీర్తి మహిళా మోర్చా అధ్యక్షురాలు నాగరాణి, డివిజన్ ప్రధాన కార్యదర్శి, యువమోర్చ అధ్యక్షుడు లడ్డు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బిసిల ఆకాంక్షలు నెరవేర్చే ఇండియా కూటమికే మద్దతు

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : బీజేపీకి బీసీల ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని , మోడీ అగ్రవర్ణాల రాజకీయ ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నాడని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి బీసీలు బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ మేరకు శనివారం బషీర్ బాగ్ ఫతే మైదాన్ క్లబ్ లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బిసి సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పాల్గొని ఇండియా కూటమికి మద్దతు ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.... బీసీలు ఏనాడు చూడని పార్టీ కేంద్రంలో ఉన్నదంటే అది బీజేపీయే అని అన్నారు. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు రిజర్వేషన్ల అనుకులులకు, వ్యతిరేకులకు మధ్య జరుగుతున్న ఎన్నికలని అన్నారు. మోడీ, అమిత్ షాలకు ఎన్నిసార్లు బిసిల సమస్యలు తెలిపిన పట్టించుకోలేదన్నారు. దేశానికి ఒక హోంమంత్రి హోదాలో ఉండి రిజర్వేషన్లు తొలగిస్తామనడం సిగ్గుచేటని అన్నారు. ప్రపంచంలోనీ అగ్రరాజ్యాలలో ఒకటయిన అమెరికా అధ్యక్షుడికి రెండుసార్లు అవకాశం ఇస్తారనీ మోడీకి ఎందుకు మూడోసారి అవకాశం ఇవ్వాలని ప్రశ్నించారు. బిజెపి ఏ రాష్ట్రంలో అయితే కులగణన చేస్తామంటారో ఆ రాష్ట్రాన్ని కూల్చేస్తారని అన్నారు. ముస్లింల రిజర్వేషన్లు రద్దు చేసి బీసీలకు ఎలా ఇస్తారని అగ్రవర్ణాలకు కల్పించిన 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ రద్దు చేసే దమ్ముందా అంటూ ప్రశ్నించారు. బిసి కులగణన చేస్తామని, మహిళ రిజర్వేషన్లు అమలు చేస్తామని అనేక అంశాలపై సానుకూలంగా ఉన్న బిసిల డిమాండ్లు నెరవేర్చే పార్టీ అయిన ఇండియా కూటమికి బిసిల సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమినే ఓటువేసి గెలిపించాలన్నారు. బిసిల బతుకులు మారాలనే ఉద్దేశంతో బిజెపిని గద్దె దించడానికి బిజెపి హటావో అనే నినాదాన్ని ముందుకు తీసుకెళ్తామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్, జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు, వేముల వెంకటేష్, గంధం రాములు, మిద్దె రాములు, ప్రొఫెసర్ భాగయ్య, విద్యార్థి నాయకులు విక్రమ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లకు అనుమతి లేదు

### రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రంలోనికి సెల్‌ఫోన్ తీసుకెళ్ళేందుకు ఏలాంటి అనుమతి లేదని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఓ ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఏన్నికల్లో భాగంగా ఈనెల 13వ తేదిన జరిగే పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్‌లను అనువతించడంలేదని, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఓటర్లు, ఏన్నికల సిబ్బంది ఇట్టి విషయాన్ని గమనించి, సెల్‌ఫోన్‌లను పోలింగ్ కేంద్రాలవద్దకు తీసుకురావద్దని ఆయన సూచించారు.



కాప్రా,మేజర్ న్యూస్.. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మీర్పేట్ హెచ్ బీ డివిజన్ పరిధిలోని చైతన్యనగర్ కాలనీలో కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీర్‌పేట్ హెచ్‌బి కాలనీలో కార్నర్ మీటింగ్‌లో సునీత మహేందర్ రెడ్డి

### సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



కాప్రా, మేజర్ న్యూస్.. కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలువుతోనే అభివృాఎద్ధి, సంక్షేమం సాధ్యమని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ లో సునీత మహేందర్ రెడ్డి గెలిచి తీరాలన్నారు.కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జలగం వెంకటేష్ నాయకులు , శ్రీనివాస్ ముదిరాజ్ ,సంతోష్ రెడ్డి ,సిపిఎం దుర్గయ్య ,శ్రవణ్ గౌడ్ ,మల్లికార్జున్ ,నవీన్ ,ఉదయ్ ,అనిల్ గుప్తా ,సుబ్బు ,శివ , కిషోర్, నిర్మల, సునీత,రోజా ,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు

సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

## మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓటింగ్ శాతం పెంచాడానికి ఓటర్లకు అవగాహన కార్యక్రమం




సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ రామ్ గోపాల్పేట్ డివిజన్ పరిధిలో మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి ఓటు హక్కు విలువలను, బాధ్యతలను తెలియజేశారు. మక్తాల ఫౌండేషన్ అధ్యక్షుడు జలంధర్ గౌడ్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో ఓటింగ్ శాతాన్ని పెంచడానికి తన వంతు బాధ్యతగా గత 25 రోజులుగా సికింద్రాబాద్, మల్కాజ్గిరి పార్లమెంట్ ప్రాంతలలో తన ద్విచక్రవాహనంపై ఓటింగ్ శాతాన్ని పెంచాలని బోర్డులను ఏర్పాటు చేసుకుని తిరుగుతు ప్రతి ఓటర్ ని కలుస్తూ ఓటు హక్కు రాజ్యాంగం కల్పించి ప్రాథమిక హక్కు, ఓటు ఓ బాద్యత, ఓటు ఓ కర్తవ్యం, ఓటు సామన్యుడి చేతిలో వ్రజయుదం, ఓటింగ్ మిషన్లో మీరు ఓటు వేసిన గుర్తు వివిప్యాట్ స్క్రీన్ 7 సెకండ్ల పాటు కనిపిస్తుంది.తేది 13-5-2024 రోజున మీరు ఓటు వేయాలి, మీ కుటుంభ సభ్యులను, బంధువులను, మిత్రులతో ఓటు వేయించే విధంగా ప్రతి ఒక్కరు బాధ్యతగా కలసి కట్టుగా కృషిచేసి ఓటింగ్ శాతాన్ని పెంచాలని జలందర్ గౌడ్ ఓటర్లను కోరారు.ఈ కార్య క్రమంలో ఫౌండేషన్ సభ్యులు పూర్ణచందర్, డి. ప్రకాష్, జె. సుబ్రమణ్యం, యం. శివకుమార్, ధీరజ్, జె. భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి, సంక్షేమానికి నిదర్శనం పదేళ్ల బిఆర్ఎస్ పాలన : ఎమ్మెల్సీ

### తెలంగాణ ప్రజల వానిని పార్లమెంట్లో వినిపించేందుకు రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలి : ఎమ్మెల్యే

దుండిగల్ మేజర్ న్యూస్ : అభివృద్ధికి, సంక్షేమానికి నిదర్శనం పదేళ్ల బిఆర్ఎస్ పాలన అని, అభివృఎద్ధిని కొనసాగించాలన్న, పార్లమెంటులో తెలంగాణ ప్రజల వానిని వినిపించాలన్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీ గెలిపించి పార్లమెంటుకు పంపించాలని ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, ఎమ్మెల్సీ కేపీ. వివేకానందలు కోరారు. శనివారం మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి కె.ఆర్.సి.ఆర్ హరితవనం, ప్రగతి నగర్ అమరవీరుల స్తూపం ప్రాంతాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, ఎమ్మెల్సీ కేపీ. వివేకానంద ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలన సంక్షేమం, అభివృఎద్ధికి నిదర్శనం అయితే... గత పదేళ్ల బిజెపి, నాలుగు నెలల కాంగ్రెస్ ప్రభుత్వాల పాలన అబద్ధవు హామీలు, మోసపూరిత వాగ్దానాలకు నిదర్శనమన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేస్తే తెలంగాణ ప్రజల భవిష్యత్తు ప్రశ్నార్ధకమేనన్నారు. కనీసం తెలంగాణ ప్రజల వానిని పార్లమెంట్లో వినిపించే నాయకుడే ఉండరన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని నాలుగవ నెంబర్ పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్



యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు, మేకల వెంకటేష్, బాలాజీ నాయక్, గాజుల సుజాత, రాఘవేందర్ రావు, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, సునీత, రాజేందర్ రెడ్డి, ఆయా డివిజన్ల అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## నేషన్ ఫస్ట్ -ఓటింగ్ మస్ట్

**- నోటాకు మాత్రం ఎవ్వరూ ఓటు వేయొద్దు - ప్రతి ఒక్కరు ఓటు అనే ఆయుధాన్ని సద్వినియోగం చేసుకోవాలి : మేడ్చల్ జిల్లా కన్వీనర్ నగేష్**



కొంపల్లి మేజర్ న్యూస్ : నోటాకు మాత్రం ఎవ్వరూ ఓటు వేయకుండా ప్రతిఒక్కరు అ రోజుని హాలిడే గా కాకుండా ఒక ముఖ్యమైన రోజుగా భావించి ఇంట్లో వాళ్లని చుట్టుపక్క వాళ్లకు ఓటు గురుంచి అవగాహన కల్పించాలని అలాగే ప్రతి ఒక్కరు ఓటు అనే ఆయుధాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా కన్వీనర్ నగేష్ ప్రజలకు పిలువునిచ్చారు. శనివారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మేడ్చల్ జిల్లా అద్వర్యంలో మేడ్చల్ జిల్లా కన్వీనర్ నగేష్, నగర సంయుక్త కార్యదర్శి లక్ష్మి శ్రీ , సాయి కుమార్, అక్షయలు పత్రికల విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 13వ తారీకున జర్గుతున్నటువంటి ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్నవారు రాజ్యాంగం మనకు ఇచ్చినటువంటి ఈ హక్కును 100 శాతం వినుయోగించుకొని, ప్రజల నాయకుడిని ఎన్నుకోవాలని పిలువునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగినటువంటి 42శాతం ను 100శాతం చేయడం మనందరి బాధ్యత అని, దేశంలో ఎన్నో అద్భుతాలు జరుగుతున్నాయి.. అటు సైనుకుల విషంలో కాని, దేశ అభివృఎద్ధి విషంలో కానీ, కరోనా కాలంలో కూడా భయపడకుండా దేశాని కాపాడుకున్నారు. ఇలా దేశంలో ఇంకా ఎన్నో జరగాల్సిన అభివృఎద్ధి పనులు జరగాలి అంటే మనం అందరం చేసే సహాయం ఒకటే ఓటు వేయడని అన్నారు. ప్రతి ఒక్కరు తప్పకుండా ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకోవాలన్నారు.

## కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో బిజెపిలోకి చేరికలు




హైదరాబాద్, మేజర్న్యూస్ఃఎన్నికల తేదీ దగ్గర పడుతున్న కొద్దీ భారతీయ జనతా పార్టీలోకి ఇతర పార్టీలను మంచి వలసలు జోరుగా సాగుతున్నాయి. శనివారం చేవెళ్ల నియోజకవర్గం లోని అజీజ్ నగర్ పార్టీ కార్యాలయంలో శంకర్ పల్లి ఎంపీపీ ధర్మాన్నగారి గోవర్ధన్ రెడ్డి బిజెపిలో చేరారు. వారికి చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కాషాయ కండువాలు కప్పి భారతీయ జనతా పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసిన చేవెళ్ల ప్రజలు తన వెంట నిలిచారని అన్నారు. పోల్ మేనేజ్మెంట్ పేరిట రంజిత్ రెడ్డి చేస్తున్న కుట్రలను అడ్డుకోవాలని ఆయన బిజెపి శ్రేణులకు పిలువునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అటు కాంగ్రెస్ పార్టీకి ఇటు భారత రాష్ట్ర సమితికి కాలం చెల్లిందని అన్నారు. దేశం మొత్తం మోదీ హవా నడుస్తోందని చెప్పారు. మన రాష్ట్రంలోనూ భారతీయ జనతా పార్టీ 12 నుండి 15 స్థానాల్లో విజయం సాధించబోతుందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆశాభవం వ్యక్తం చేశారు. కార్యకర్తలు కష్టపడి పనిచేయడంతోనే తాను చేవెళ్లలో రెండు లక్షల పైచిలుకు ఓట్లతో విజయం సాధించబోతున్నానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచి వనస్వి - సేవా తపస్వి ఉప్పల

**ఉప్పల శ్రీనివాస్కు ఆకృతి ఘన సత్కారం**



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃనిస్వార్ధంగా సమాజ హితం కోసం పని చేసిన వారే నిజమైన నాయకులు అని ఆకృతి సంస్థ అధ్యక్షుడు ఆకృతి సుధాకర్ అన్నారు. అక్షయ తృతీయను పురస్కరించుకొని ఉప్పల ఫౌండేషన్ ద్వారా అర్హులైన ఎందరో పేద యువతీ యువకులకు సహాయ సహకారాలు అందిస్తున్న తెలంగాణ టూరిజం కార్పోరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్గుప్తాను ఆకృతి పక్షాన సత్కరించారు. ఈ సందర్భంగా సుధాకర మాట్లాడుతూ గత పాతికేళ్లుగా నిరుపేద యువతీ యువకుల వివాహాలకు మంగళ సూత్రాలు,మెట్టెలు, నూతన వస్త్రాలు శ్రీనివాస్ గుప్తా వితరణ చేస్తున్నట్లు తెలిపారు. వికలాంగులకు వీల్ చైర్స్ అందిస్తున్నారు అంటూ ప్రశంసించారు. ప్రతి తన పుట్టిన రోజున ఆర్ధికంగా వెనుకబడిన ఒక మెరిట్ విద్యార్థిని గుర్తించి ఉన్నత చదువులకు అయ్యేఖర్చంతా భరిస్తూ, ఇప్పటి వరకు పాతిక మంది విద్యార్థులు ఈ ఫౌండేషన్ ద్వారా లబ్ది పొందడం ఎంతో గొప్ప విషయమన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన సంఖ్యా శాస్త్ర నిపుణులు దైవజ్ఞశర్మ మాట్లాడుతూ ఉప్పల శ్రీనివాస్ యువకుడిగా ఉన్నపుడే ఎంతో పరిణతి చెందిన సేవా మూర్తిగా నేను ఎరుగుదును అన్నారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న సినీ కవి డా. వడ్డేపల్లి కృష్ణ మాట్లాడుతూ పుచ్చువడం తప్ప ఇవ్వడంలో ఉన్న ఆత్మానందాన్ని ఎరిగిన వ్యక్తి శ్రీనివాస్గుప్తా అన్నారు. ఆయన మంచి మనస్వి నిరంతర సేవా తపస్వి అంటూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా ఫౌండేషన్ అధ్యక్షుడు చేపూరి శంకర్, కాంగ్రెస్ మహిళా నాయకులు గౌరీ, పద్మతో పాటు ఉప్పల ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

### గాయత్రిశేఖర్కు అభినవ నాట్యమంజరి బిరుదు ప్రదానం....

ముషీరాబాద్,మేజర్న్యూస్ :శ్రీశ్యామగాయత్రి మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో డైరెక్టర్ చిల్లా శివపార్వతి పుట్టినరోజు వేడుకలు త్యాగరాయగానసభలో ఘనంగా జరిగాయి.సి.గాయత్రిశేఖర్కు అభినవ నాట్యమంజరి -బిరుదు, ప్రతిభాపురస్కారం ప్రదానం చేసారు. గుదిబండి వెంకటరెడ్డి జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ చైర్మెన్, డా.చింతలపూడి త్రినాథరావు,గొర్తి చంద్రశేఖర్,వి.అన్నపూర్ణ, ,జ్యోతిశేఖర్లు అతిథులుగా హాజరయ్యారు. మల్లెల వసుంధర,ఎన్.గణపతి, సుబ్రహ్మణ్యం,బి.జ్యోతిర్మయిలతో పాటు నిర్వాహకురాలు చిల్లా శివపార్వతి మధురమైన సినీగీతాలను ఆలపించారు.

## దానంకి మద్దతుగా నవీన్ యాదవ్ ఆద్వర్యంలో భారీ బుల్లెట్ ర్యాలీ

**- జుబ్లీహిల్స్లో కాంగ్రెస్ మెజర్టీ తెచ్చి దానం నాగేందరకు బహుమతి ఇస్తానన్న నవీన్ యాదవ్- జుబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఎ వి.నవీన్ యాదవ్కి మద్దతు పలికిన యువత**





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; కేవలం రెండు రోజులు ఎన్నికలకు సమయం మిగిలిన ఉన్నా, అన్ని పార్టీల నాయకులు, నేతలు, కార్యకర్తలు తమదైన శైలిలో తమ అభ్యర్థిని గెలిపించడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో ముఖ్యంగా సికింద్రాబాద్ నియోజకవర్గంలో నుంచి కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేంద్ర ను గెలిపించడానికి యూత్ ఐకాన్, జుబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఎ వి.నవీన్ యాదవ్ ఆద్వర్యం లో ప్రచారం జోరందుకుంది. శనివారం జుబ్లీహిల్స్ లో నిర్వహించిన బుల్లట్ ర్యాలీ కి భారీ స్పందన వచ్చింది. ఎంఐఎం నాయకులు సైతం నవీన్ యాదవ్ వద్దకు వచ్చి మద్దతు పలికారు. కాంగ్రెస్ విజయం కోసం ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేసి అధికం మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో ప్రజల మనసులో చెరగని ముద్ర వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో కూడా తమ కాంగ్రెస్ అభ్యర్థులు అధిక సంఖ్యలో విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారం నిర్వహించారు.

## పార్టీ నేతకు జన్మదిన శుభాకాంక్షలు

రహ్మత్నగర్, మేజర్ న్యూస్. డివిజన్కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జావిద్ జన్మదినమును పురస్కరించుకొని సుల్తాన్నగర్లోని ఫంక్షన్ హాల్లో జరిగిన వేడుకల్లో ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష్యులు, జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొని జావిద్కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష్యులు డి.సంజీవ, నేతలు సయ్యద్ రసూల్, అఫ్సర్, అజీం, ముజిబ్, బాబు జాని పాల్గొన్నారు.

# సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి ఎంఐఎం పూర్తి మద్దత్తు

**- నాగేందర్ గెలుపును ఎవ్వరు ఆపలేరు - సీఎన్.రెడ్డి - సెక్యులర్ విధానంతో ఉన్న పార్టీకే మా మద్దత్తు - - ఎంఐఎం జూబ్లీహిల్స్ ఇన్‌చార్జ్ అన్వర్ సాదత్**



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ అభ్యర్థి దానం నాగేందర్ గెలపునకు మా పూర్తి మద్దత్తు ఉంటుందని ఎంఐఎం పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ అన్వర్ సాదత్ స్పష్టం చేశారు. ఈ మేరకు అన్వర్ సాదత్ పార్టీ నేతలతో రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డిని తన కార్యాలయంలో శనివారం కలిసి తమ పార్టీ తరపున మద్దత్తు తెలిపారు. అనంతరం అన్వర్ సాదత్ మాట్లాడుతూ కులమతాలకతీతంగా సెక్యులర్ విధానంతో ముందుకు వెల్తున్న కాంగ్రెస్ పార్టీకి తోడుగా ఉండాలన్న మా అధ్యక్ష్యుడు సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసి ఆదేశాల మేరకు ఇక్కడకు రావడం జరిగందని పేర్కొంటు బీజేపి గెలుపును అడ్డుకోవడం , కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే మా పార్టీ ఎజండా తెలిపారు. సీఎన్.రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టి అమలుపరుస్తున్న ఆరు గ్యారెంటీల పథకాలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు పరుస్తున్న ప్రజా పాలనతో లభిస్తున్న ప్రజల ఆశీర్వాదంతో పాటు నేడు ఎంఐఎం పార్టీ మద్దత్తు తెలుపడంతో మాకు మరింత బలం చేకూరింది. రాబోవు ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో దానం నాగేందర్ గెలుపును ఎవ్వరు ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ రహ్మత్‌నగర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి సులెమాన్, ఎర్రగడ్డ కో కార్పొరేటర్ మహ్మద్ అజర్, నేతలు ఫేరోజ్, సద్దాం ఖాద్రి, సయ్యద్ అలీ, బాబర్ ఖాన్, మిరాజ్ మల్లిక్, కాంగ్రెస్ పార్టీ నేతలు ఎత్తరి అంతయ్య , ఇక్బాల్, మన్సూర్, సాబేర్, శ్రీనివాస్, షరీఫ్ పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి : తెలంగాణ రాష్ట్ర అడ్వొకేట్ జేఏసీ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని తెలంగాణ రాష్ట్ర అడ్వొకేట్ జేఏసీ కోరింది. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలసాని సురేష్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడవక ముందే ప్రభుత్వాన్ని కూల్చేందుకు బిఆర్ఎస్ , బీజేపీ పార్టీలు కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. ఇప్పుడిప్పుడే రాష్ట్ర ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందని... ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రతిపక్షాల కుట్రలు సరైనవి కాదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులకు అత్యధిక సంఖ్యలో గెలిపించుకొని , కేంద్రంలో కాంగ్రెస్ ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ... రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి డోకా ఉండదన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ బత్తుల కృష్ణ, వెంకటేష్ ఇంద్ర పల్లి, నాయకులు ఏబీ వేద్ ప్రకాష్, సంతోష్, రాజేష్, శ్యాంసుందర్, వెంకట్రామిరెడ్డి, శ్రీకాంత్ యాదవ్, రామారావు, లక్ష్మీరెడ్డి, విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ దళపతి ఆర్ కృష్ణయ్యను పరామర్శించిన అంబాల నారాయణ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఆంధ్రాలో బీసీ ఉద్యమాల దళపతి ఆర్ కృష్ణయ్య పై జరిగిన దాడి అమానుషమని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ అన్నారు. ఈ దాడిని పూర్తిగా ఖండిస్తున్నామని చెప్పారు శనివారం విద్యానగర్ లోని బీసీ భవనంలో ఆర్ కృష్ణయ్యను పరామర్శించి దాటి జరిగిన తీరుపై చర్చించారు. మూడు దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది విద్యార్థులు, యువకులు, అనాథల బ్రతుకుల్లో వెలుగును నింపిన మహనీయుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. నేడు రెండు రాష్ట్రాల్లోని ప్రభుత్వాలలో ఉన్న ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రులు సైతం ఉద్యమ దళపతి శిష్యులనే విషయం గుర్తించాలన్నారు. అటువంటి మహా వ్యక్తి పై దాడి చేసిన వ్యక్తులు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి లేదని అంబాల నారాయణ గౌడ్ హెచ్చరించారు. ఈ దాడి బీసీ ఉద్యమకారులపై జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సామాజిక ఉద్యమ నాయకులు దొమ్మేట వెంకటేష్ తెలంగాణ ఉద్యమకారుడు నవారి ప్రభాకర్ రెడ్డి పోయే విద్యార్థి జేఏసీ నేత రవితేజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారీ మెజార్టీతో కాసాని జ్ఞానేశ్వర్‌ని గెలిపించుకుంటాం





శంషాబాద్, మేజర్‌న్యూస్ (మే 11) : చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కాసానీ జ్ఞానేశ్వని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని శంషాబాద్ మున్సిపలిటి చైర్పర్సన్ సుష్మమహేందర్‌రెడ్డి కౌన్సిలర్లు మీడియా సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు... తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ఆద్వర్యంలోనే అభివద్ధి జరిగిందని గత మూడు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు తెలుసుకున్నారు, కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఎక్కడ అమలు కాలేదు మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారు. ప్రజలు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ బీజేపీలకు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. గత మూడు రోజులుగా శంషాబాద్ బీఆర్ఎస్ పార్టీలో చోటు చేసుకున్న పరిణామాలపై మాట్లాడుతు... ఎవరో కొందరు స్వలాభాపేక్షతో బీఆర్ఎస్ పార్టీన ఇవీడినారో వారికి ప్రజలు తగిన బుద్ధి చెపుతారన్నారు. కొందరు వ్యక్తులు పోయినంత మాత్రానా బీఆర్ఎస్‌కి ఎమీ ఒరిగేదిలేదన్నారు. రెట్టింపు ఉత్సాహంతో బీఆర్ఎస్ కార్యకర్తలు పనిచేస్తున్నారు. కేసీఆర్ అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరిస్తు చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం కృషి చేస్తున్నారన్నారు. అందరి సమన్వయంతో భారీ మెజార్టీతో కాసాని జ్ఞనేశ్వర్‌ని చేవెళ్ల పార్లమెంటు సభ్యునిగా గెలిపించుకుంటామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు వెంకటేశ్ గౌడ్, మున్సిపల్ చైర్పర్సన్ సుష్మమహేందర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ బండి గోపాల్ యాదవ్, సీనియర్ నాయకులు గణేశ్ గుప్త, కౌన్సిలర్లు చెన్నం అశోక్, మేకల వెంకటేశ్, ఆయుల్ కుమార్, అజయ్, నాయకులు బుచ్చిరెడ్డి, మహేందర్‌రెడ్డి, కొనమొల శ్రీను, ప్రసాద్ తదితర బీఆర్శ్రీస్ నాయకులు పాల్గొన్నారు.

# బిఎన్‌రెడ్డినగర్‌లో బిజెపి భారీ బైక్ ర్యాలీ

**కమలం పువ్వు గుర్తుకు ఓటేద్దాం - ఈటల రాజేందర్‌ను గెలిపించుకుందాం**

**బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపును కోరుతు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం బిఎన్‌రెడ్డినగర్‌లో బిజెపి శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత దేశం ప్రపంచ దేశాలు గర్వించే దేశంగా ముందుకు సాగుతుందన్నారు. దేశం మరింత అభివృద్ధి సాధించాలంటే మరో సారి నరేంద్రమోడీ ప్రధాని కావాలని ప్రజలంతా కోరుతున్నారని అందుకనుగుణంగా కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, డివిజన్ వర్కింగ్ ప్రసిడెంట్ విష్ణువర్ధన్‌రావులతో పాటు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోక్ సత్తా పార్టీ బీజేపీకి సంపూర్ణ మద్దతు

**కూకట్పల్లి లోక్ సత్తా ఇంచార్జి వంశీ ప్రసాద్**



అల్లాపూర్, మేజర్ న్యూస్ : దేశ ఆర్థిక భవిష్యత్ మెరుగు పడాలంటే, దేశ రక్షణ విభాగం బాగుండాలంటే ప్రతి ఒక్కరు బీజేపీ పార్టీకి ఓటు వేయాలని లోక్ సత్తా పార్టీ కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జి వంశీ ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మా పార్టీ అధ్యక్షులు జయప్రకాశ్ నారాయణ్ ఆదేశాల మేరకు దేశ ఆర్థిక భవిష్యత్ కొరకు బిజెపి కి మద్దతు తెలపడం జరుగుతుందని కావున కూకట్పల్లి నియోజకవర్గం లో ఉన్న లోకసత్తా అభిమానులందరూ బిజెపి కి మద్దతు ఇవ్వవలసిందిగా వంశీప్రసాద్ కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం , బాలకృష్ణ పాల్గొన్నారు

# శభాష్ .... హరీష్ .



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి ప్రముఖ సినీ దర్శకుడు వట్టి కూటి హరీష్ ను బిజెపి రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఘనంగా సత్కరించారు. ప్రస్తుతం హోరాహోరీగా జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రధాని నరేంద్ర మోడీపై ఉన్న అభిమానంతో పాటను రచించి, చిత్రీకరించారు. ఈ పాట మోడీ పాలనా తీరును, ప్రభుత్వ పథకాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలుపుతూ వారి అభిమానాన్ని విశేషంగా చోరగుంటున్నది. స్వచ్ఛందంగా ఎటువంటి లాభాన్ని ఆశించకుండా ,మోడీపై తనకున్న అభిమానాన్ని చాటుకున్న హరీష్ ను సత్కరించడం తనకు ఆనందంగా ఉందని కిషన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అంబర్పేట నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హోమ్ గార్డులకు ఎన్నికల విధుల్లో నిర్వహించవల్సిన విధుల గురించి వివరించిన నగర అదనపు పోలీస్ కమిషనర్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ముగిసేందుకుగాను శనివారం గోషామహల్ పోలీస్ స్టేడియంలో హోమ్ గార్డ్స్,సిటీ పోలీస్,కర్నాటక రాష్ట్ర హోమ్ గార్డుల సేవలను ఎన్నికల్లో వినియోగించేందుకుగాను నగర పోలీస్ కమీషనర్,అదనపు కమీషనర్ లా అండ్ ఆర్డర్,పోలీస్ హెడ్ క్వార్టర్స్ అండ్ ట్రైనింగ్ ఆఫీసర్స్ కార్ హెడ్ క్వార్టర్స్,టి.ఎస్.ఎన్.ఏ.బి.,టి.ఎస్.ఐ.సి.సి.సి.,ట్రాఫిక్,ఉమెన్ సేఫ్ట్ వింగ్,సి.సి.ఎస్. పోలీసు అధికారులతో నగర పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించి, ఎన్నికల్లో నిర్వహించిన విధుల గురించి దిశ,నిర్దేశం చేశారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేవ రకు పోలీసు అధికారులు,పోలీసులు,హోమ్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పోలింగ్ కేంద్రాలవద్ద ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. అక్రమంగా ప్రజలను వాహనాల్లో తరలించడం,200 మీటర్లలోపు పోలింగ్ కేంద్రాలవద్ద ఏవరుకూడ సంచరించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి అక్రమంగా సెల్‌ఫోన్ తీసుకువెళ్ళెవారిపట్ల పూర్తి నిఘాను ఉంచాలని,ఆయా పార్టీల అభ్యర్థులు,నేతలు బస్తీల్లోకివెళ్ళి ఏలాంటి ప్రచారం చేయకుండా తగిన దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ఎన్నికల కమీషన్ జారీ చేసిన నియమ నిబంధనలను కచ్చితంగా అమలు పరిచే మనందరిమీదే ఉందని నగర అదనపు పోలీస్ కమీషనర్ తెలిపారు.

## వ్యభిచారం గృహంనుంచి మైనర్ బాలికను రక్షించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కమీషనర్స్ టాస్క్‌ఫోర్స్,వెస్ట్ జోన్ టీమ్‌లు సంయుక్తంగా వ్యభిచారం గృహంమీద దాడి నిర్వహించి,వ్యభిచార కూపంలో బందీ అయిన ఓ మైనర్ బాలికను విముక్తి కలిగించినట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. రాశ్మి పెరుమల్ తెలిపారు. ఈకేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.....జూబ్లీహిల్స్‌కు చెందిన పి. లక్ష్మి (38),ఆమె వృత్తిరీత్యా సినీ ఆర్టిస్టుగా పనిచేస్తుంది. సినీ రంగంలో ఆమెకు లభించే ఆదాయం పెద్దగా సరిపోకపోవడంతో,తన నివాసాన్నే వ్యభిచార గృహంగా మార్చివేసి,గుట్టుగా వ్యభిచారం వృత్తిని ప్రారంభించింది. ఇదిలా ఉండగా నిందితురాలు లక్ష్మి ఓ మైనర్ బాలికను చిన్నప్పటినుంచి ఇంట్లోనే తన బిడ్డగా పెంచుకుంది. మైనర్ బాలికను నిందితురాలు గత రెండు సంవత్సరాలుగా వ్యభిచారం వృత్తిలోకి దిగమంటూ బ్లాక్‌మెయిల్ చేయడం ప్రారంభించింది. దీంతో అందుకు ఆ మైనర్ బాలిక నిరాకరించడంతో నిందితరురాలు ఆమెను కర్రతో కొట్టడం,బలవంతంగా ఇనుప రాడ్‌ను కాల్చి మైనర్ బాలిక శరీరంమీద వాతలు పెట్టి తీవ్రంగా హింసించేందని ఆమె తెలిపారు. ఆ బాలిక పాఠశాలకు వెళ్ళకుండా చదువును మానివేయించి,ఆమె జుట్టునుకూడ కత్తిరించి మానసిక వేధింపులకు పాల్పడేదని,తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు కమీషనర్ ఆఫ్ టాస్క్‌ఫోర్స్,వెస్ట్ జోన్ బృందం ఒక్కసారిగా వ్యభిచారం నిర్వహిస్తున్న నిందితుడి గృహంపై దాడిచేసి, మైనర్ బాలికను రక్షించి, నిందితురాలిని అరెస్టుచేసి,ఆమెకు సహకరిస్తున్న వారిమీదకూడ చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఈ. జంగయ్య,ఎస్.ఐ.లు బి. అర్విండ్ గౌడ్,జి.నవీన్,సిబ్బంది పాల్గొన్నారు.

## నరేంద్ర మోదీనే మరోసారి ప్రధాని కాబోతున్నారు :తోకల శ్రీనివాస్‌రెడ్డి



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మే 10) : భారతదేశ ప్రధాన మంత్రిగా బీజేపీ ఆద్వర్యంలో నరేంద్రమోదీ మరోసారి కాబోతున్నారని భారతీయ జనతాపార్టీ నాయకులు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎన్నిల ప్రచారంలో భాగంగా శంషాబాద్ మండల పరిధిలోని పెద్దతూప్ర, ముచ్చింతల్ గ్రామాల్లో చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దత్తుగా ఎన్నిల ప్రుచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలనుద్ధేశించి మాట్లాడుతు... దేశప్రగతికి బీజేపీ నరేంద్రమోదీనే కావాలని దేశవ్యాప్తంగా ప్రజలంత ఒక నిర్ణయానికి వచ్చారు. అందుకు జూన్ 4న ఫలితాలు వస్తాయన్నారు. భారతీయ జనతాపార్టీ ఆద్వర్యంలో ఎన్‌డీఏ 410 స్థానాల్లో విజయం సాదించబోతుంది అందులో చేవెళ్ల మొదటి స్థానంలో వుండబోతుందన్నారు. కేంద్ర పథకాలు ఈరోజు ప్రతీకుంటుంబానికి అందుతున్నాయి అందుకు గత ఐదు ఎళ్లుగా బియ్యమిస్తుంది ఎవరంటే ప్రజలే మోదీ ఇస్తున్నారన్నారు. భారతదేశం సురక్షితంగా వుండాలంటే నరేంద్రమోదీనే ప్రధానిగా వుండాలన్నారు. కాంగ్రేస్ పార్టీ వారు ప్రధాని మోఓదీపై బీజేపీపై అనవసమైన ఆరోపణలు చేస్తున్నారు. దేశప్రజలు గమనిస్తున్నారు ఈ ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీకి మరోసారి భంగపాటు తప్పదన్నారు. అందరు కమలంపువ్వు గుర్తుపై ఓటేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భరీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ బీజేపీ అధ్యక్షులు చిటికెల వెంకటయ్య, జిల్లా బీజేపీ కార్యదర్శి చంద్రయ్య, తదితర బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలంతా కాంగ్రేస్ పార్టీతోనే వున్నారు తేరుపల్లి రమేష్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మే 11) : చేవెళ్ల పార్లమెంటు కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి రంజీత్‌రెడ్డికి మద్దత్తుగా శంషాబాద్ మండల పరిధిలోని పెద్దతూప్ర గ్రామంలో కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు తేరుపల్లి రమేష్ ఆద్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు... చేవెళ్ల కాంగ్రేస్ అభ్యర్థి రంజీత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం నియోజక వర్గంలో ప్రజలంతా కాంగ్రేస్ పార్టీతోనే వున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆద్వర్యంలో ప్రజలకు ఆరు గ్యారంటీలతో మంచి లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. చేవెళ్ల పార్లీమెంటులో కాంగ్రేస్ పార్టీ అభ్యర్థికి ప్రజలు భారీ మెజార్టీని ఇవ్వబోతున్నారన్నారు. దేశాభివృద్ధి తారతమ్యం లేకుండా సామాజిక న్యాయం జరగాలంటే దేశంలో కాంగ్రేస్ పార్టీ ప్రభూత్వమే రావాలి అందుకు బీజేపీని మోడీని ఓడించడానికి ప్రజలు సంకల్పం తీసుకున్నారన్నారు. అందరు కాంగ్రేస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని అన్నారు.

## శంకర్ పల్లిలో బిఆర్ఎస్‌కు బిగ్ షాక్

### బిజెపిలో చేరిన శంకర్ పల్లి ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి

శంకర్ పల్లి మేజర్ న్యూస్(మే 11) శంకర్ పల్లిలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి శనివారం ఆయన బిజెపి పార్టీలో చేరారు. ఎన్నికలు రెండు రోజులు మిగిలి ఉండగా ఒక్కసారిగా ఆయన బిజెపిలో చేరడంతో బి ఆర్ ఎస్ పార్టీకి షాక్ తగిలినట్టు అయింది. చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో వికారాబాద్ లో జరిగిన బిజెపి అగ్ర నేతల సమావేశం అనంతరం ఆయన బిజెపి పార్టీ కండువా కప్పుకున్నారు. ఆయనకు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆయనతో పాటుగా చందిప్ప ఎంపీటీసీ దయాకర్ రెడ్డి, శంకర్ పల్లి మున్సిపల్ బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు దండు రామ్మోహన్ లు సైతం బిజెపి లో చేరారు. అయితే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలువు కోసం ఆయన తీవ్రంగా శ్రమించారు. ఉన్నట్టుండి బిజెపిలో చేరడంతో బిఆర్ఎస్ పార్టీకి మండలంలో పెద్ద దెబ్బ అని చెప్పవచ్చు.

## బిజెపికి ఓటు వేయండి

### గడపగడపకు శ్రీరామ కాలనీలో బిజెపి నాయకుల ప్రచారం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 11):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో బిజెపికి ఓటు వేయాలని 20వ వార్డు బిజెపి నాయకులు గడపగడపకు తిరిగి ప్రచారం చేశారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా శుక్రవారం బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోడ హరికృష్ణ నేత ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. భరతమాత ముద్దుబిడ్డ దేశ ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని శ్రీరామ కాలనీ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి బిజెవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించండి

### ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 11):చేవెళ్ల బిఆర్ఎస్ ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను గెలిపించాలని ప్రజలను కోరారు బిఆర్ఎస్ 18వ వార్డు ఇన్చార్జి గుండు నర్సింగ్. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీలో బిఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సింగ్ మాట్లాడుతూ.జల్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధి బిఆర్ఎస్ తోనే జరుగుతుందని అన్నారు. ప్రజలు గ్రహించి బిఆర్ఎస్ కు ఓటు వేసి చేవెళ్ల ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని కోరారు.

## రామరాజ్యం కోసం బిజెపికి ఓటు వేయండి

### మామిడిపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిజెపి నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 10):రామరాజ్యం కోసం బిజెపికి ఓటు వేయాలని ప్రజలను కోరారు మామిడిపల్లి మాజీ కౌన్సిలర్ ఈరంకి వేణుగౌడ్. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మామిడిపల్లి రంగనాయకుల కాలనీలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వేణు గౌడ్ మాట్లాడుతూ.దేశంలో రామరాజ్యం రావాలంటే మరోసారి కేంద్రంలో మోదీ ప్రధానమంత్రి కావాలని అన్నారు.బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేసి తమ ఓటును వృధా చేసుకోవద్దని ప్రజలకు సూచించారు. ప్రజలందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి మరోసారి దేశంలో మోదీని ప్రధానమంత్రి చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి,బిజెవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.